ప్రజాశక్తి
శనివారం 4 ఫిబ్రవరి 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా







కంకిపాడు పోలీసుస్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు



పెద అవుటపల్లి వద్ద ఉపాధ్యాయులను అరెస్టు చేస్తున్న పోలీసులు



పెనమలూరు పోలీసుస్టేషన్ వద్ద ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు తదితరులు

ఉపాధ్యాయుల సంకల్ప దీక్ష భగ్నం

వందలాది మంది అరెస్టు, వివిధ స్టేషన్లకు తరలింపు

సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ పిలుపుమేరకు కృష్ణాజిల్లా గన్నవరం సుందరయ్య విద్యానగర్ ధర్నస్థలి ప్రాంగణంలో శుక్రవారం చేపట్టిన ఉపాధ్యాయుల సంకల్ప దీక్షను పోలీసులు పోలీసులు భగ్నం చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ఉపాధ్యాయులను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. పోలీసుల చర్యపై పెద్ద అవుటపల్లి వద్ద ఉపాధ్యాయులు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. ఐదుగురు సీఐలు, 10 మంది ఎస్ఐలు, 400 మంది పోలీసులు అంపాపురం, ఆత్కూరు టోల్గేట్, చిన్న అవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రి, సుందరయ్య విద్యానగర్, వేపగుంట రోడ్డు, గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో మొహరించి కార్లు, బస్సులు, ఆటోలు తనిఖీలు చేశారు.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ పేజీల్లో)

ఆ గ్రామాలకు ఎన్నికలు లేనట్లే !

ఎన్నికల నోటిఫికేషన్లో లేని మూడు గ్రామాలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలంలో గొల్లపూడి, జక్కంపూడి, రామరాజ్యనగర్, వైఎస్ఆర్ గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఇకపై ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపించడంలేదు. మూడేళ్ల క్రితం గొల్లపూడి, జక్కంపూడి గ్రామ పంచాయతీలను విభజించి వాటితోపాటు కొత్తగా రామరాజ్యనగర్, వైఎస్ఆర్ గ్రామ పంచాయతీగా (జక్కంపూడి కాలనీ) విభజించారు. పంచాయతీ ఎన్నికలకు కొద్ది నెలల క్రితమే విభజన జరగడంతో ఆ నాలుగు పంచాయతీలకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేదు. కాగా, రాష్ట్రంలోని ఖాళీగా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు పదవులు, ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తును ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 27వ తేదీలోగా ఓటర్ల జాబితాలను రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నీలం సాహ్ని శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ఆ జాబితాలో మండలంలో ఎన్నికలు జరగని గొల్లపూడి, జక్కంపూడి, రామరాజ్యనగర్, వైఎస్ఆర్ గ్రామ పంచాయతీలు లేవు. ఇదిలావుండగా, స్థానిక రాజకీయ పరిణామాలలో ఆ నాలుగు పంచాయతీలను కలిపి గొల్లపూడి మున్సిపాలిటీని ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఫలితంగానే త్వరలో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఉప ఎన్నికల జాబితాలో ఆ నాలుగు పంచాయతీల పేర్లు కానరాలేదు. దీంతో ప్రభుత్వం గొల్లపూడి మున్సిపాలిటీ ఏర్పాటుకే కట్టుబడి ఉందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఆ నాలుగు పంచాయతీలలోప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన జరుగుతుండగా, మున్సిపాలిటీ ఏర్పాటుపై తీర్మానాలు చేసి మున్సిపల్‌శాఖకు పంపించినట్లు తెలిసింది. కాగా, నాలుగు పంచాయతీలలో సుమారు 50 మంది ఓటర్లు ఉంటారనిన అధికారులు అంచనా వేశారు. తాజా ఓటర్ల జాబితా ప్రకారం ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. ఇదిలావుండగా, నాలుగు గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా మున్సిపాలిటీని ఏర్పాటు చేయాలనే అధికార వైసిపి ప్రతిపాదనలపై ప్రతిపక్ష టిడిపి నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు మేలు చేయని బడ్జెట్ ఎందుకు ? : సిపిఎం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రజలకు మేలు చేయని బడ్జెట్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కోనేరుసెంటర్లో శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి దేశ ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్లకు రాయితీలు ఇస్తున్నదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను అమ్మి కార్పొరేట్లకు లాభం చేకూరుస్తోందన్నారు. ప్రజలకు ఏమాత్రం ఉపయోగంలేని బడ్జెట్ వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ భవిష్యత్తులో మరిన్ని నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు సిహెచ్ రాజేష్, సీనియర్ నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం తూట్లు పొడుస్తోందన్నారు. ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమాన్ని విస్మరిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు సిహెచ్ జయరావు, ఎమ్‌డి యూనస్, పిఎన్ఎం నాయకులు పి.నాగయ్య, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి పి.రాజు, ఐద్వా నాయకులు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.విజయలక్ష్మి, కె.సుజాత, సిపిఎం నాయకులు బి.సత్యనారాయణ, ఈడే రామారావు, కె.అంబాప్రసాద్, హమాలీ సీనియన్ నాయకులు జొన్నలగడ్డ శివ తదితరులు పాల్గొన్నారు.



చేనేతను మరణశయ్యపైకి నెట్టిన కేంద్రం

ఏపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ

ప్రజాశక్తి-పెడన : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 2023-24 సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో చేనేతకు కేవలం రూ.200 కోట్లు మాత్రమే కేటాయించడం ద్వారా పరిశ్రమను మరణశయ్యపైకి నెట్టేసినట్లుగా మారిందని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ విమర్శించారు. కృష్ణాజిల్లా పెడన పట్టణంలోని సజ్జా నాగేశ్వరరావు ఇంటి వద్ద శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ రంగానికి, పవర్ లూమ్ యజమానులకు రాయితీలు కల్పించే విధంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ పరిపాలనలో చేనేత రంగానికి రూ.2600 కోట్లు కేటాయిస్తే అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బిజెపి తాము అధికారంలోకి వస్తే రూ.5000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డు ద్వారా చేనేతను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లానని ప్రకటించారు. రిలయన్స్ కంపెనీ చేనేత పరిశ్రమలోకి అడుగుపెట్టిన సందర్భంలో ఆ కంపెనీకి అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు చేస్తోందన్నారు. రాష్ట్ర చేనేత కార్మిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు సజ్జా నాగేశ్వరరావు మాట్లాడారు. చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోరు రాజు మాట్లాడారు. అనంతరం పెడన మహాత్మా గాంధీ మున్సిపల్ పార్కు వద్ద కేంద్ర బడ్జెట్‌కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంచల నరసింహారావు, వాసా గంగాధర రావు, నందం చంద్రకళ, ఊట్ల పేరయ్య లింగం, పొన్న సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పి.బాలకృష్ణ తదితరులు

ఆర్‌టిసి ప్రయాణీలకుపై టోల్ 'పోటు'

తాజాగా బంటుమిల్లి రోడ్డులో వసూళ్లు ● త్వరలో అవనిగడ్డ రోడ్డులోనూ ప్రారంభం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

జాతీయ రహదారులపై టోల్ వసూళ్ల ఆర్టీసీ ప్రయాణికులకు భారంగా మారుతోంది. మచిలీపట్నం-విజయవాడ, విజయవాడ -ఏలూరు రూట్లలో ఇప్పటికే టోల్ వసూళ్ల భారం ప్రయాణికులపై పడింది. తాజాగా మచిలీపట్నం -బంటుమిల్లి రూటులో ఆర్టీసీలో ప్రయాణికులపైన ఈ భారం పడింది. ఆయా రూట్లలో పెరిగిన ఛార్జీలను తలుచుకుంటేనే ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. 216 కత్తిపూడి -ఒంగోలు జాతీయ రహదారిపై మంజులూరు వద్ద నూతనంగా టోల్ గేట్ ఏర్పాటు చేశారు. మచిలీపట్నం- బంటుమిల్లి రోడ్డులో తిరిగే ఆర్టీసీ బస్సు ఒక్క ట్రిప్‌కు రూ.150 చొప్పున వెళ్లి రావడానికి రూ.300 టోల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తోంది. ఆర్టీసీ సంస్థ ఈ భారాన్ని ప్రయాణికులపై మోపింది. మచిలీపట్నం- బంటుమిల్లి వెళ్లేందుకు గతంలో టికెట్ ఛార్జీలు రూ.30 ఉండగా, అది కాస్తా రూ.40కి పెరిగింది. ఈ రూటులో రోజువారీ 11 ఆర్టీసీ సర్వీసులు తిరుగుతున్నాయి. మచిలీపట్నం- నర్సాపురం నాలుగు బస్సులు ఎనిమిది ట్రిప్పులు, మచిలీపట్నం- బంటుమిల్లికి ఏడు బస్సులు తిరుగుతున్నాయి. ఒక్కొక్కటి 10 ట్రిప్పుల చొప్పున మొత్తం 70 ట్రిప్పులు తిరుగుతున్నాయి. ఈ రూట్లో ఆక్యుపెన్సీ రేటు 56శాతంగా నమోదవుతోంది. మొత్తం 78 సర్వీసులకు సంబంధించి రోజువారీ 1,716 మంది ప్రయాణికులు ఈ బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. వీరందరిపై రోజుకు రూ.17,160 వరకు అదనపు ఛార్జీల భారం పడుతోంది.



త్వరలో అవనిగడ్డ రూటులోనూ.....

జిల్లాలోని అన్ని ప్రధాన రూట్లలో ఒప్పటికే టోల్‌గేట్లు ఉన్నాయి. మచిలీపట్నం -విజయవాడ రూటులో కంకిపాడు బైపాస్ ఎంట్రన్స్ వద్ద, విజయవాడ -గన్నవరం- ఏలూరు రూటులో బాపులపాడు మండలం పొట్టిపాడు వద్ద టోల్ ప్లాజాలు ఏర్పాటు చేశారు. తాజాగా 216 రహదారిపై మంజులూరు వద్ద ఏర్పాటు చేశారు. ఈరూటులోనే పులిగడ్డ-పెనుమూడి వారధికి ముందుగా మరో టోల్ ప్లాజాను నిర్మించారు. త్వరలోనే టోలు వసూలుకు జాతీయ రహదారుల సంస్థ సన్నాహాలు చేస్తోంది. ఈ రూటులోనూ ప్రయాణికులపై ఛార్జీలు భారం పడనుంది.


అబ్దుల్ కరీం కు నియామక పత్రం అందజేస్తున్న కే. చక్రవర్తి

కోఆప్షన్ సభ్యునిగా అబ్దుల్ కరీం

ప్రజాశక్తి - గంపలగూడెం : గంపలగూడెం మండల కో ఆప్షన్ సభ్యునిగా షేక్ అబ్దుల్ కరీం శుక్రవారం ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. గత ఆరు నెలల క్రితం పూర్వపు సభ్యుడు షేక్ లతీఫ్ అకాల మరణంతో తిరిగి ఎన్నిక అనువార్యమైంది. శు క్రవారంనాడు స్థానిక మండల పరిషత్‌లో జరిగిన ఎన్నికలకు అధికారిగా కె.చక్రవర్తి వ్యవహరించారు. కరీం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కే శామ్యూల్, తహశీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో వై పి రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజలకు వైద్యసేవలు అభినందనీయం : ఉదయభాను



ప్రజాశక్తి-వత్సవాయి : గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వైద్య సేవలు అందించటం చాలా అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో న్యూ హోప్ మినిస్ట్రీస్ సంస్థ చిల్లకల్లు వారి ఆధ్వర్యంలో రెండురోజులు పాటు జరిగే ఉచిత మెగా కంటి,దంత, జనరల్ వైద్య శిబిరాన్ని శుక్రవారం ఎసిపి నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. అమెరికన్ ఆసుపత్రి డాక్టర్లు, శంకర నేత్రాలయం (గుంటూరు), మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (ఖమ్మం) వారి సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ న్యూ హోప్ సంస్థ వారు గత 20 సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని సంస్థ ప్రెసిడెంట్ రెవరెండ్ పాపబతిని ప్రభుదాస్‌ను అభినందించారు. డాక్టర్ అరుణ్ లేక్ అమెరికా వారు అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటుచేశారు. కంటి,దంత జనరల్ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న అమెరికన్ డాక్టర్లకు ఉదయభాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుత ప్రభుదాస్, సర్పంచ్ భూక్యా సీతమ్మ, జడ్పీటీసీ యేసుపోగు దేవమణి,మండల వైసిపి అధ్యక్షులు గాదెల రామారావు, పిఎసిఎస్ అధ్యక్షులు రంగిశెట్టి మూత్తయ్య, నాయకులు యేసుపోగు శ్రీనివాస్, భూక్యా రాజా, కొలికపోగు వెంకటేశ్వర్లు, చింతల ఏడుకొండలు, పండుగ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకూ మన ప్రభుత్వం


పథకాలు వివరిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని 17వ వార్డు లో శు క్రవారం నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండి తోక జగన్మోహన్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అమ్మ ఒడి, విద్యాదీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, రైతు భరోసా, డ్వాక్రా రుణ మాఫీ, చేయూత, ఆసరా తదితర సంక్షేమ పథకాలు అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందజేయటంలో రాజకీయాలతో సంబంధం లేకుండా, అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ అందజేస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఒక పక్క సంక్షేమం తో పాటు, విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, జెడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, ఎంపిపి మలక్ బషీర్, కార్యదర్శి కనగాల రవికుమార్, నాయకులు నారిశెట్టి శ్రీనివాస్, దేవరకొండ గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-నందిగామ

ఈనెల ఆరోతేదీన రాష్ట్రవ్యాప్తంగా ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో జరిగే సమ్మెలో పాల్గొంటున్నామని తెలియజేస్తూ నందిగామ ఐసిడిఎస్ అధికారికి శుక్రవారం సమ్మె నోటీస్‌ను సిఐటియు నాయకులు అందజేశారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలనీ, ఫేస్ రికగ్నేషన్ యాప్ రద్దు చేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. విజయవాడలో జరిగే మహాధర్నాకు తరలిరావాలని అంగన్వాడీ ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు నాయకురాలు కె.సరళ, ఫాతిమా, పద్మ పాల్గొన్నారు.

మైలవరం : ఈనెల 6న రాష్ట్రవ్యాప్తంగా విజయవాడలో జరిగే ధర్నాకు వెళ్తున్నామని, తెలియజేస్తూ ముందుగా మైలవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారికి శుక్రవారం సమ్మె నోటీసును అందజేశారు. సిఐటియు మండల కార్యదర్శి సి హెచ్ సుధాకర్,అధ్యక్షులు ఆర్. పుష్పకుమారి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్య క్షులు పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


నందిగామలో...


మైలవరంలో...

మద్యం మత్తులో తమ్ముడి హత్య

ప్రజాశక్తి-మైలవరం : మద్యం మత్తులో తమ్ముడిని అన్న చంపిన సంఘటన గురువారం అర్ధరాత్రి మైలవరంలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన కృష్ణవరపు ప్రసన్నకుమార్(26) తమ్ముడు అరుణ్ కుమార్ (24) పొందుగల రోడ్డులో నివాసం ఉంటున్నారు. అన్నదమ్ములు ఇద్దరూ తాపీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వారిలో ప్రసన్న కుమార్‌కు వివాహమైంది. అర్ధరాత్రి అన్నదమ్ములు ఇద్దరు బంధువు సత్యనారాయణతో కలిసి పొందుగల రోడ్డు చివర మద్యం సేవించారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇంటికి రాగా తల్లి రమణ చిన్న కొడుకుని మందలించింది. దీంతో చిన్న కొడుకు తల్లిపై దూషణకు దిగాడు. గొడవ ఎందుకురా? అని అన్న ప్రసన్నకుమార్ అమ్మను అకారణంగా ఎందుకు దూషిస్తావని మందలించాడు. దాంతో ఇద్దరికీ మాటా మాటా పెరిగింది. అంతటితో ఆగక ప్రసన్నకుమార్ ఇంట్లో ఉన్న కూరగాయలు కోసే కత్తితో తమ్ముడిని పొడిచాడు. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రక్తపు మడుగులో పడివున్న అరుణ్‌కుమార్‌ను మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా రక్తంకారిపోవటంతో కొంత సమయానికి మృతి చెందాడు. ప్రసన్న కుమార్‌ను పోలీసులు అదుపులో తీసుకున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు. శుక్రవారం ఉదయం మైలవరం ఏసిపి రమేష్,సి ఐ.రమేష్,ఎస్ఐ రాంబాబులు సంఘటనా స్థలాన్ని సందర్శించి హత్యకు గల కారణాలపై విచారించారు. ప్రసన్నకుమార్ గతంలో మైనర్ బాలికను మాయమాటలు చెప్పి తీసుకెళ్లటంతో కేసు నమోదైవుంది.

సీతారాంపురం తండాలో 'ఇదేం ఖర్మ ..మన రాష్ట్రానికి'


పంటలను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-మైలవరం : మండలంలోని సీతారాంపురం తండాలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం 'ఇదేం ఖర్మ..మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమా గ్రామంలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో మూడేళ్లుగా మంచినీళ్ల రావడంలేదని సర్కార్ పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుందన్నారు. పంచాయతీలు ఏకగ్రీవంగా ఇస్తే ఉద్ధరిస్తామని అరచేతిలో వైకుంఠం చూపించారన్నారు. పైపు లైన్ వాల్వ్‌కు మరమ్మతులు చేయకుండా కృష్ణానది నీళ్లు ఇవ్వకుండా గ్రామంలో మంచి నీళ్లు అమ్ముకోవడానికి అధికార పార్టీకి చెందిన నాయకులు సహకరిస్తున్నా రన్నారు. అనంతరం మామిడి, మిరప,పత్తి,చేలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర పరిశీలకులు ఎం.దారు నాయక్, ఎఎంసి మాజీ చైర్మన్ వజ్రాల. కుమార్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లేఅవుట్ మార్గంలో వంతెన నిర్మించాలని వినతి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్‌లో మోడల్ జగనన్న లేఔట్‌కు సరైన మార్గం లేక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలోనే మోడల్ జగనన్న కాలనీని నున్నలో ఏర్పాటు చేశారు. కాలనీ గ్రామానికి దాదాపు ఆరు కిలోమీటర్లు దూరంలో ఉంది. దానికి తోడు మార్గంలో చినకంచి వద్ద కొండవాగుపై గతంలో నిర్మించిన చెప్టా ప్రమాదకరంగా ఉందని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల అదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడిక్కక్కడే మృతి చెందింది. అయినా నేటి వరకు వంతెన నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి పెట్టలేదని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా చప్టా స్థానంలో పక్కా వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



విజయవాడను మేటిగా తీర్చిదిద్దుతాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అజిత్ సింగ్ నగర్ : దేశంలోనే మోడల్ నగరంగా విజయవాడను తీర్చిదిద్దటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కంకణబద్ధులై కృషిచేస్తున్నారని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నగరంలోని 58, 59వ డివిజన్లలో రూ.29.93 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ ఎండి రుహుల్లా, నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ ఎండి షాహినా సుల్తానాలతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు నిర్వహించారు. తొలుత రూ.6.32 లక్షలతో పునరుద్ధరించిన రైల్వే అండర్ బ్రిడ్జి మార్గాన్ని ప్రారంభించారు. అనంతరం ఇందిరానాయక్ నగర్లో రూ.12.25 లక్షల వ్యయంతో త్రాగునీటి పైపు లైన్ పనులతో పాటు.. వంతెన కింది భాగాన రూ.11.36 లక్షల వ్యయంతో నూతన శానిటరీ ఇన్స్ పెక్టర్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అజిత్ సింగ్ నగర్ ఆర్.యు.బి. నిర్మాణానికి సెంట్రల్ రైల్వే నుంచి, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల నుంచి అనుమతులు తీసుకొచ్చినట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ జానారెడ్డి, నాయకులు అవుతు శ్రీని వాసరెడ్డి, హఫీజుల్లా, అఫ్రోజ్, నేరెళ్ల శివ, కొండా జయలక్ష్మి, గల్లెపోగు రాజు, షేక్ అమిత్ పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను త్వరగా లబ్ధిదారులకు అప్పగించాలి

ప్రజాశక్తి-తిరువూరు : తిరువూరు పట్టణ శివారు పిటి కొత్తూరులో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాల్లో యుద్ధ ప్రాతిపదికన మౌలిక వసతులు కల్పించి వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్. కోటేశ్వరరావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిరువూరు అశోక్ నగర్ ప్రాంతంలో పార్టీ నాయకులతో కలిసి పర్యటించిన ఆయన టిడ్కో గృహ లబ్ధిదారుల నుంచి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల వాటా పేరుతో బ్యాంక్‌ల నుంచి రుణాలు వసూలు చేసిన ప్రభుత్వం ఆ నిధులను ఇతర పథకాలకు మళ్ళించి, గృహ నిర్మాణాలకు సంబంధించిన పనులు నిలిపేయటంతో దిక్కుతోచని పరిస్థితుల్లో లబ్ధిదారులు కొట్టు మిట్టాడుతున్నరని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూము కృష్ణయ్య, కొత్తపల్లి సుందరరావు, సుభాని, ఉదయ్, నాగుల్ మీరా, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న అధ్యాపకులు

కెజిబివి పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-ఎ.కొండూరు : మండలంలోని ఎ.కొండూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ మహేశ్వరరావు, సీఎం ఓ టి రాంబాబు, జి సి డి ఓ శాంతి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీలో జరుగుతున్న నాడు-నేడు ఫేజ్-2 పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రిన్సిపాల్ షేక్ మీరున్నిసాను, పంచాయతీరాజ్ ఏఈ సాంబశి వరావును ఆదేశించారు. అనంతరం పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులతో సమావేశమై విద్యా నైపుణ్యాలను పరిశీలించి, ఏప్రిల్‌లో నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కష్టపడి చదివి నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాలలో 8వ తరగతి బాలికలకు పంపిణీ చేసిన ట్యాబ్స్ బైజూస్ కంటెంట్ వినియోగించే తీరును పరిశీలించారు. అనంతరం పాఠశాలలో మౌలిక వసతులు, భోజన సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటర్ బోధిస్తున్న అధ్యాపకులు తమకు జీతాలు పెంచాలని వినతిపత్రం సమర్పించారు. ఎంఇఒ ఎం.రాజశేఖర్, ప్రిన్సి పాల్ షేక్ మీరున్నిసా, సీఆర్పీలు నాగపండు పాల్గొన్నారు.

దుగ్గిరాల చిన్నప్ప సేవలు చిరస్మరణీయం: ఎంఎల్ఎ

ప్రజాశక్తి-నందిగామ : రిటైర్డు ఉపాధ్యాయుడు, బుర్రకథ కళాకారుడు దుగ్గిరాల చిన్నప్ప సేవలు చిరస్మరణీయమని నందిగామ ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. పట్టణంలోని ఆర్సిఎం చర్చిలో దుగ్గిరాల చిన్నప్ప సంస్మరణ సభ శుక్రవారం జరిగింది. ఆయన చిత్రపటానికి మొండితోక జగన్మోహనరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆర్సిఎం విజయవాడ పీఠాధిపతులు వెలగతోటి జోసెఫ్ రాజారావు, కో ఆప్షన్ సభ్యులు ఎం.వై.దాసు, విశ్రాంత ఉద్యోగులు పిల్లి జయరాజు, చిరుమామిళ్ళ చైతన్య కుమార్ పాల్గొన్నారు .



ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎంఎల్ఎ వంశీ

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంఎల్ఎ వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : మండల కేంద్రమైన హనుమాన్ జంక్షన్ లో ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఎమ్మెల్యే వంశీ ఆప్యాయంగా పలకరిస్తూ మూడన్నర ఏళ్ల వైఎస్సాఆర్ సిపి ప్రభుత్వ పాలనలో పొందిన సంక్షేమ లబ్దిని ప్రజలకు వివరించారు. పేదలకు , విద్యార్ధులకు , వృద్దులతో పాటు పలువురికి తన సొంత నిధులతో ఆర్థిక సహాయం అందించారు. కొన్ని కారణాల వల్ల సంక్షేమ పథకాలను అందని వారు ఎమ్మెల్యేను కలవగా అధికారులతో మాట్లాడారు. తమ ఇళ్ల స్థలాలు కేటాయించాలని హనుమాన్ జంక్షన్ ఉంటున్న పేదలు ఎమ్మెల్యేని కోరారు. కులమతం వర్గం ప్రాంతం అనే బేధాలు చూడకుండా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తోన్న ఘనత సీఎం జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. మూగ జీవాలకు సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన డాక్టర్ వైయస్సార్ సంచార వైద్యశాల వాహనాన్ని ఎమ్మెల్యే వంశీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు సర్పంచ్ సరిపల్లి కమలా కిరణ్, మండల పార్టీ అధ్యక్షులు నక్క గాంధీ .ఎంపీపీ యరగొర్ల నగేష్. జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, బాపులపాడు ఎం డి ఓ ప్రభాకర్ రావు, బాపులపాడు సెక్రటరీ సి.వి.ఎల్ ఎస్ ఆర్ ప్రసాద్, బాపులపాడు, తిప్పనగుంట,వీరవల్లి సొసైటి ల చైర్మన్ లు యర్రం శెట్టి రామాంజనేయులు, అల్లాడి తెరిస్సా, మూల్పూరి ప్రభుకాంత్ దంటగుంట తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి గృహాలన్నీ పూర్తి చేయాలి :కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గహనిర్మాణ ప్రగతికి సంబంధించి రూఫ్ లెవల్ ఆపై నిర్మాణ స్థాయిలో 16 వేల గహలకు పైగా ఉన్నాయని, ఇవన్ని వచ్చే ఉగాధి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి గృహనిర్మాణం తదితర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గహ నిర్మాణం వేగవంతం చేయలన్నారు. బిలో బేస్మెంట్ లెవల్ స్థాయిలో ఉన్న గృహాలన్ని బేస్మెంట్ లెవల్ ఆపై స్థాయికి తీసుకువెళ్లాలన్నారు. అదే విధంగా రూఫ్ లెవల్ ఆపై స్థాయిలో ఉన్న 16 వేలకు పైగా ఉన్న గహాలు వచ్చే ఉగాది మార్చి 22లోగా గహ నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై దష్టి సారించాలన్నారు. ఫిబ్రవరి నుండి మే మాసం నాటికి గహ నిర్మాణానికి అనుకూల సమయమని కావున నిర్దేశించిన లక్ష్యాలు సాధించుటకు గహ నిర్మాణ ఎఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

స్థాయి వరకు అధికారులు కృషి చేయాలన్నారు. గృహనిర్మాణంలో వెనుకబడిన మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా ఉయ్యూరు, ఉయ్యూరు అర్బన్, వైయస్ఆర్ తాడిగడప, పెనమలూరు, అవనిగడ్డ మండలాలు స్టేజ్ కన్వర్షన్లో వెనుకబడ్డాయని, గహనిర్మాణ ప్రగతి సాధించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. అపరాజితసింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడీ ఇన్చార్జి జి.వి. సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయాధికారి మనోహరరావు, ఆర్డివో ఐ. కిషోర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

కె.విశ్వనాథ్ మృతి సినీ ప్రపంచానికి తీరని లోటు



విశ్వనాథ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ : కళాఖండాలుగా నిలిచిన అనేక చిత్రాలను అందించిన విశ్వనాథ్ మృతి తెలుగువారిని తీవ్రంగా కలచివేసిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర, మాట్లాడుతూ కళా తపస్వి కాశీనాధుని విశ్వనాథ్ మతి తెలుగువారి హదయాలను కలిచివేసిందన్నారు. తెలుగు చిత్రసీమకు ఒక గౌరవాన్ని, ప్రత్యేక గుర్తింపును తెచ్చిన మహనీయుడు విశ్వనాథ్ అన్నారు. ఆయన తెలుగు చలనచిత్ర ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లి తెలుగు సంగీత, సాంస్కృతిక వైభవాన్ని చాటిన చిత్రం శంకరాభరణం అని, అలాగే స్వాతిముత్యం సినిమా 1986 లో ఆస్కార్ బహుమతికి భారతదేశపు అధికారిక ఎంట్రీగా ఎంపికయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,మరియు పార్టీ నాయకులు, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ వెంకట కాంతారావు, పల్లపాటి సుబ్రహ్మణ్యం, పంచపర్వాల కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి కేటాయింపులు పెంచాలని ఆందోళన

ప్రజాశక్తి-బంటుమిల్లి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగం అనుబంధ రంగాలకు తక్కువ కేటాయింపులకు నిరసనగా కృత్తివెన్ను మండలంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రానికి, వ్యవసాయ రంగానికి ప్రధాన ప్రాజెక్టు అయినటువంటి పోలవరంకి నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. ధాన్యం సేకరణలో బడ్జెట్లో నిధులు తగ్గించటం, ఎరువులకు బడ్జెట్లో దాదాపు 50 వేల 420 కోట్లు గత సంవత్సరం కంటే తగ్గించటం, ఆహార సబ్సిడీకి సంబంధించి గత సంవత్సరం కంటే 90 వేల కోట్లు తగ్గించారని, దీనివల్ల ఆహార సంక్షోభం తీవ్రతరమవుతుందన్నారు. ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్ కంటే 30000 లో కోట్ల తగ్గించడం శోచనీయమన్నారు. అలాగే గిట్టుబాటు ధర గురించి బడ్జెట్లో ప్రస్తావించకపోవడం వ్యవసాయ రంగానికి సంబంధించి నిధులు అతి తక్కువగా కేటాయించడం వల్ల రైతులకు వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం వాటిలిద్దని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రొఫెసర్ స్వామినాథన్ సిఫార్సు ప్రకారం మద్దతు ధర చట్టం చేసి రైతులకు ఒకే సారి రుణమాఫీ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కత్తివెన్ను మండల రైతు సంఘం అధ్యక్షులు పట్టపు ఏసుబాబు, కష్ణారావు, శ్రీపతి తాండవ కష్ణ ,పుప్పాల



ఆందోళన చేస్తున్న నాయకులు

నరసింహారావు, పాశం విట్టల్, పిన్నింటి రత్తయ్య ,పర్వతనే నాగేశ్వరరావు ,అర్నాజు శ్రీను, అర్జంపూడి సూరిబాబు, వెంకటేశ్వరరావు, మామిల్లమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవం, సింధు స్నానాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-కోడూరు : హంసలదీవి గ్రామంలో గల ప్రముఖ దేవాలయం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో 4వ తేదీ జరగబోవు స్వామివారి కళ్యాణ మహెూత్సవానికి, అలాగే ఈనెల 5వ తేదీన కష్ణ సాగర సంగమం వద్ద జరిగే సింధు స్నానాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సాగర సంగమం వద్ద లోతు ఎక్కువగా ఉండటం వల్ల భక్తులకు జల్లు స్థానాలు ఏర్పాటు చేస్తున్నట్లు కోడూరు మండల తాసిల్దార్ లతీఫ్ పాషా తెలిపారు. హంసలదీవి గ్రామపంచాయతీ అధికారులు హంసలదీవి, పాలకాయ తిప్ప గ్రామాలను పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించి ఆహ్లాదకరంగా తయారు చేశారు. పాలకాయతిప్ప కరకట్ట వద్ద నుంచి పర్యావరణ విజ్ఞాన కేంద్రం వరకు రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్ళ కంపలు తొలగించి, చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయించారు. దూర ప్రాంతాల నుంచి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

వచ్చే భక్తులకు బీచ్ వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ట్యాంకర్ల ద్వారా మంచినీటిని ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. మహిళలు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. పాలకాయతిప్ప మెరైన్ పోలీసులు 20 మంది గజ ఈతగాళ్లను సింధు స్నానాలు సందర్భంగా ప్రమాదాలను నివారించడానికి ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈసందర్భంగా అవనిగడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అవనిగడ్డ డి.ఎస్.పి సారాధ్యంలో ముగ్గురు సీఐలు, 9 మంది ఎస్ఐలు, కానిస్టేబుల్స్, హెూంగార్డ్స్, సచివాలయ మహిళా పోలీసులతో కలిపి మొత్తం 250 మంది పోలీసులు ఈ సింధు స్నానాలకు కోడూరు నుంచి దింటిమేరక మీదుగా హంసలదీవి బీచ్ వరకు ప్రధాన కూడళ్లలో, అలాగే కోడూరు నుంచి ఉల్లిపాలెం మీదుగా హంసలదీవి లోని వేణుగోపాల స్వామి ఆలయం వరకు ప్రధాన కూడళ్లలో విధులు నిర్వహిస్తూ భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకుంటారని అన్నారు. వీరితోపాటు కోడూరు ఎస్సై రాజేంద్రప్రసాద్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న విదేశీ విద్యాదీవెన నిధులు విడుదల



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా విదేశీ సంస్థలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను పూర్తి చేయడానికి ఇష్టపడే విద్యార్థుల ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాలలో నాలుగు సమాన వాయిదాల రూపంలో రీయింబర్స్ చేస్తుందని కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కృష్ణా జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద జిల్లాలో ఒక కోటి 11 లక్షల 84 వేల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ అయినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జమలమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిక అధికారిణి కె. సరస్వతి, బీసీ వెల్ఫేర్ డిడి సి హెచ్ లక్ష్మీ దుర్గా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం. ఫణి ధూర్జటి తదితరులు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారిగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇంఛార్జి అధికారిగా ఏ. శ్రీనివాసరావును నియమిస్తూ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం బీసీ సంక్షేమ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ లక్ష్మీ దుర్గ రెండు నెలలపాటు వ్యక్తిగత సెలవు పై వెళ్లడంతో వెనుకబడిన తరగతుల సేవ సహకార సంగ కార్యనిర్వహక సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న ఏ.శ్రీనివాసరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో పేకాట నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు చల్లపల్లి ఎస్సై చినబాబు శుక్రవారం సిబ్బందితో ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో ఎనిమిది మంది పేకాటరాయుళ్ళను అదుపులోకి తీసుకుని వారి నుండి 11,900 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఎక్కడైనా పేకాట శిబిరాలు కోడిపందాలు నిర్వహించిన ఎడల వారిపై చట్టపరమైన చర్య తీసుకుంటామని, ఎక్కడైన పేకాట శిబిరాలు కోడి పందాలు నిర్వహిస్తే సమాచారం అందించాలన్నారు.

మృతుని కుమార్తెకు పిఎసిఎస్ సాయం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన కోసూరు వీర రాఘవయ్య జనవరి 23న మరణించారు. మృతునికి పిఎసిఎస్‌లో సభ్యత్వం ఉంది. వీరరాఘవయ్య కుమార్తె జోషి ప్రియాంకకు ఛైర్‌పర్సన్ కోసూరు కోటేశ్వరరావు రూ.10 వేల నగదును అందించారు. గతంలో రూ.5000 సాయాన్ని ఈ ప్రభుత్వంలో పెంచిన విషయం విదితమే. సొసైటీ కార్యదర్శి వన్నెంరెడ్డి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది కోసూరు వెంకట రమణ, కోసూరు రేణుకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

బలిపశువులు కాక ముందే మేల్కోండి : రావి

ప్రజాశక్తి-గుడివాడ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఎంతో తెలివిగల వ్యక్తిని, ఆయన అక్రమ సంపదనకు మీ పేర్లు ఉపయోగించి డబ్బును దోచుకుంటున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొడాలి నాని బినామీలు బలిపశువులు కాకముందే మేల్కోవాలన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువత కోసం యువగళం పాదయాత్ర వారంరోజుల్లో 100 కిలోమీటర్లు పూర్తయ్యిందన్నారు. వైకాపాకు చెందిన యార్లగడ్డ వెంకట్రావు, దుట్టా రామచంద్రరావులు కొడాలి నాని గురించి అతిదారుణంగా మాట్లాడారన్నారు. కటిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మహిళా అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి, నాయకులు యలమంచిలి సతీష్, కంచర్ల సుధాకార్, పోలాసి ఉమా, అసిలేటి నిర్మల, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కేతనకొండ గ్రామంలోని జానెట్ డిగ్రీ అండ్ జూనియర్ కళాశాల వి ద్యార్థులకు హెల్మెట్ వాడకంపై



ఇబ్రహీంపట్నం సిఐ శ్రీను శుక్రవారం అవగాహన కల్పించారు. అధిక వేగం, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన వల్ల అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. బైక్‌పై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలన్నారు. హెల్మెట్ వినియోగించడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించుకోవచ్చన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు.

5న వైష్ణవ సంఘ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-భవానీపురం: హెచ్‌బి కాలనీలోని హెచ్‌ఆర్‌టి ఫార్మా కాంప్లెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్ర నూతన



యశోధ

కార్యాలయాన్ని ఈ నెల 5వ తేదీ ప్రారంభించనున్నట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్పీ యశోద శేషగిరిరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9.05 గంటలకు సంఘం వ్యవస్థాపకులు, ప్రముఖ ఇంజనీరు టి.శోభనాద్రి, ఏపీ చాత్తాద శ్రీవైష్ణవ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ టి.మనోజ్‌కుమార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం మహిళలకు చీరలు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

కానిస్టేబుల్‌పై కేసు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో హైవే (రోడ్ సేఫ్టీ) మొబైల్ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఎఆర్ కానిస్టేబుల్ టి.వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వం, సిఎం జగన్ గురించి అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకరంగా మాట్లాడిన సంఘటనపై అతనిపై చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చిల్లకల్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.

హైకోర్టు జడ్జిని కలిసిన న్యాయవాదులు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో నిర్మాణం పూర్తయిన సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ప్రారంభోత్సవ అనుమతి కోసం హైకోర్టు న్యాయమూర్తి, కృష్ణాజిల్లా ఇన్చార్జి జడ్జి సి.ప్రవీణ్‌కుమార్‌ను నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెకంటి జీవరత్నం, సీనియర్ న్యాయవాదులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ న్యాయమూర్తి యేసురత్నం కుమార్, సీనియర్ న్యాయవాదులు రంగారావు, మట్టా ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల గ్రామంలో హోండా షోరూం సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి రెండు బైక్ లు ఎదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘటనలో రెండు బైక్‌లపై ఉన్న నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలిసిన వెంటనే నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్రకుమార్, ఎస్ఐ పివియస్ సుబ్రహ్మణ్యం సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జాతీయ రహదారుల పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ: గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి, రైల్ ఓవర్ రైల్ (ఆర్ఓఆర్) పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జెసి ఎస్. నూపుర్ అజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి, రైల్ ఓవర్ రైల్ తదితర పనులపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ నుండి ఖమ్మం వరకు నిర్మాణం జరుపుకుంటున్న జాతీయ రహదారి గ్రీన్ ఫీల్డ్ ఎలైన్మెంట్‌కు సంబంధించి స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలనిఆదేశించారు. రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్ట్ లో భాగంగా గొల్లపూడి, జక్కంపూడి గ్రామాలకు సంబంధించిన సబ్ డివిజన్ రికార్డ్ సిద్ధం చేయాలనీ ఆదేశించారు. ఇబ్రహీంపట్నం వద్ద పవిత్ర సంగమం వరకు ఉన్న రహదారికి సంబంధించి రిక్వజేషన్ ఇవ్వాలని ఆదేశించారు. గుణదల రైల్వే డబ్లింగ్ కు సంబంధించి భూ సేకరణపై మార్కెట్ వాల్యూ ప్రతిపాదనలు సమర్పించాలని నార్త్ తసీల్దార్ ను ఆదేశించారు. భవానిపురం వద్ద సర్వీస్ రోడ్ నిర్మాణానికి డిక్లరేషన్ ప్రతిపాదనలు రూపొందించి అందజేయాలన్నారు.

ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ : సిపిఎం



నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, ప్రజలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సిపిఎం విజయవాడ పశ్చిమ నగర్ కమిటీ ఆధ్వర్యంలో వన్‌టౌన్ శంకర్ కేఫ్ సెంటర్‌లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కష్ణ, 50వ డివిజన్ కార్పొరేటర్ బి.సత్యబాబు మాట్లాడుతూ ఎపికి ప్రత్యేక హోదా పదేళ్ళ ఇస్తామని ప్రకటించి పది సంవత్సరాలు అవుతున్నా ఇవ్వకుండా కేంద్రంలోని బిజెపి మోగిస్తోందన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాల అభివృద్ధి నిధులు, రాజధాని నిధులు, పోలవరం ప్రాజెక్టు నిధులు, విశాఖ రైల్వే జోన్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, విజయవాడ విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు, గిరిజన యూనివర్సిటీ, పెట్రోలియం కారిడార్, పోర్టు కారిడారు వంటి వాటికి కేటాయించలేదన్నారు. పట్టణ సంస్కరణలు, చెత్త పన్ను, ఆస్తి పన్ను, నీటి మీటర్లు, పట్టణ ప్రజలపై భారాలు వేసేలా ఉన్న కేంద్ర బడ్జెట్‌ను ప్రజలందరూ వ్యతిరేకించాలని అన్నారు. పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 22 నుండి 28 వరకు దేశవ్యాప్తంగా సిపిఎం చేపట్టిన ప్రచార ఆందోళన కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యవర్గ సభ్యురాలు జి.ఆదిలక్ష్మి, నగర కమిటీ నాయకులు జి. వెంకట్రావు, ఇ.వి.నారాయణ, సిహెచ్.దాసు, జి.సుబ్బారెడ్డి జి.బాలదుర్గారావు, ఆర్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు మాల్వియా యాత్ర స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-విజయవాడ: మహిళా సాధికారత సందేశాన్ని వ్యాప్తి చేయడానికి, మహిళల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా సైక్లింగ్ చేస్తున్న ఆషా మాల్వియా యాత్ర నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమని జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ అన్నారు. మధ్యప్రదేశ్ నుండి ఢిల్లీ వరకు సంపూర్ణ భారత యాత్ర చేస్తున్న సైక్లిస్ట్ ఆశా మాల్వియా శుక్రవారం జెసిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాకు మాల్వియా అనేక శిఖరాలను అధిరోహించి భారత జెండాను ఎగురవేశారన్నారు. నవంబర్ ఒకటిన ప్రారంభమైన సంపూర్ణ భారత్ యాత్రలో భాగంగా ఎనిమిది రాష్ట్రాలలో 8,545 కిలోమీటర్లు ప్రయాణించారన్నారు. మొత్తం 11 నెలల వ్యవధిలో న్యూఢిల్లీలో తన ప్రయాణాన్ని ముగించనుందన్నారు. యాత్ర విజయవంతంగా సాగాలని జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ ఆకాంక్షించారు. మాల్వియా మాట్లాడుతూ దేశంలో మహిళలకు పూర్తి భద్రత



ఉందని, మహిళా భద్రత సాధికారతపై దేశమంతటా సైక్లింగ్ చేస్తున్నానన్నారు. ఇప్పటికే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సైకిల్‌యాత్ర చేశానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి ఓ.హేమచంద్ర, జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి యు.శ్రీనివాసరావు ఉన్నారు.

షాబుఖారి బాబాను దర్శించుకున్న ఎండిఒ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీలోని హజరత్ సయ్యద్ షాబుఖారి బాబాను ఎంపిడివో బి.రామకృష్ణనాయక్, గుంటుపల్లి పంచాయితీ కార్యదర్శి షేక్ రఫీ శుక్రవారం దర్శించుకున్నారు. షాబుఖారి బాబా దర్గా 426వ ఉరుసు మహోత్సవం సందర్భంగా వారు దర్గాను సందర్శించారు. అనంతరం లంగర్‌ఖానాలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

డ్రగ్స్ వినియోగంతో దుష్ఫలితాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని జెఆర్సి విశ్వభారతి డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం 'మత్తు పదార్థాల వినియోగం-దుష్ఫలితాలు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట ఎస్ఐ బివి రామారావు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. దేశ భవిష్యత్తు యువత మీదే ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.ఎన్.రమేష్, జై.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్లకు ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ పెద్ద తిరునాళ్ల సందర్భంగా జగ్గయ్యపేట డిపో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ప్రసాద్ తెలిపారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుండి నందిగామ, జగ్గయ్యపేట బస్‌స్టేషన్ల నుండి ఏర్పాటు చేయనున్న బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కొండపల్లిలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ పదో వార్డు) కౌన్సిలర్ కరిమికొండ శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల కష్టాలు తీరాలంటే వైసిపి రాక్షస పాలన పోవాలన్నారు. జగన్‌రెడ్డి నిరంకుశ విధానాలను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కార్యదర్శి జువ్వా రాంబాబు, రామినేని రాజశేఖర్, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు, కొండపల్లి మున్సిపల్ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పిజిఐ నుంచి ప్లాటినం ఆభరణాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పిజిఐ ఇండియా ద్వారా 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినం నుంచి రూపొందించబడిన ప్లాటినం ఎవారా ఆభరణాల కలెక్షన్స్‌ను అందిస్తున్నట్లు సంస్థ ప్రతిరిధి నితిన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాటినం ఆభరణాల పట్ల ఇటీవల మహిళలు మక్కువ చూపుతున్నారని వారి అభిరుచికి అనుగుణంగా ఆభరణాలను అందిస్తున్నట్లు తెలిపారు. క్యాజువల్ వేర్, పార్టీవేర్, వర్‌కకవేరఖ లేదా ఇండియన్ వేర్ ఏదైనా సరే ప్లాటినం ఎవారా అద్భుతమైన కలెక్షన్స్‌ను అందిస్తుందన్నారు. ప్రదానంగా నెక్లెస్‌లు, ఆకట్టుకునే మణికట్టు ఆభరణాలు, చెవిరింగులు, వాలంటైన్స్‌డే సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు.

యుటిఎఫ్ సంకల్ప దీక్ష

ప్రజాశక్తి-నందిగామ: పాతపెన్షన్ విధానం సాధనకై నందిగామ యుటిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఉపాధ్యాయులు సంకల్ప దీక్ష చేపట్టారు. ఉపాధ్యాయులపై పోలీసులు అవలంభిస్తున్న మొండివైఖరిని ఖండించారు. అనుచిత వ్యాఖ్యాలను ఉపసంహరించుకోవాలని, అక్రమంగా అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టిఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, నాయకులు కుంచెం లక్ష్మీనారాయణ, ప్రభాకర్, వెంకటాద్రి, మేదరమెట్ల



కోటేశ్వరరావు, యలమందయ్య, శ్రీనివాసరావు, నరసింహారావు,సైదులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలి : ఎస్ఇ

ప్రజాశక్తి-విజయవాడ: విద్యుత్ ప్రమాదాలు జరగకుండా గృహ వినియోగదారులు భద్రతా ప్రమాణాలు పాటించాలని విజయవాడ ఆపరేషన్ ఎస్.ఇ ఎ మురళిమోహన్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ విజయవాడ సత్యనారాయణపురం పరిధిలో విద్యుత్ పరికరాల వాడకంలో సరైన అవగాహన లేక, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో విద్యుత్ షాక్‌కు గురైన ఘటనలో తండ్రితో పాటు కుమార్తె కూడా మృత్యువాత పడటం బాధాకరమన్నారు. ఇటువంటి నేపథ్యంలో భద్రతా ప్రమాణాలు, విద్యుత్ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గృహ వినియోగదారులు ఇంటికి ఎర్తింగ్ ఇచ్చినప్పుడు కనీసం రెండు ఎర్త్ ఎలక్ట్రోడ్‌లను అమర్చాలన్నారు.

కృష్ణానదిలో పడి సచివాలయ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి-నందిగామ: చందర్లపాడు మండలంలోని కోనాయపాలెం గ్రామ సచివాలయంలో విలేజి అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అప్పనబోయిన శివ (25) శుక్రవారం కష్ణానదిలో పడి మృతిచెందారు. సచివాలయం ఉద్యోగస్తులు శుక్రవారం చందర్లపాడు మండలంలో మీటింగ్ వెళ్లి తిరిగి వస్తూ కాసరబాద సమీపంలో ఈత కొట్టారు. గుంటూరు జిల్లా అచ్చంపేట మండలం వైపు ప్రమాదవశాత్తు శివ మునిగిపోయాడు. పోలీసులు శివ మృతదేహాన్ని బయటకు తీసి నందిగామ పోస్టుమార్టంకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాఫిక్ స్టాపర్ల ఏర్పాటు

ప్రజాశక్తి-వన్‌టౌన్: నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం ప్రైవేటు సంస్థల తోడ్పాటు అభినందనీయమని వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు అన్నారు. శుక్రవారం వెస్ట్ జోన్ పరిధిలోని పలు రోడ్లు, వీధుల్లో ట్రాఫిక్ స్టాపర్లు ఏర్పాటు చేశారు. నగరంలోని వేగా జ్యువెలరీ వారు అందించిన 600 ట్రాఫిక్ స్టాపర్లు పోలీసులకు అందజేశారు. వాటిల్లో విజయవాడ ట్రాఫిక్ పోలీస్ వారికి ట్రాఫిక్ నియంత్రణ నిమిత్తం 60 స్టాపర్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ రామచంద్రరావు దాతలను అభినందించారు. భవానీపురం సెక్టార్ ట్రాఫిక్ సిఐ రామచంద్రరావు, ఎస్సై అర్జున్‌రావు, సిబ్బంది వేగా జ్యువెలరీ అధినేత నవీన్, సుధాకర్ పాల్గొన్నారు.



నవరత్నాల పేరుతో ప్రజలకు నామాలు : సౌమ్య

ప్రజాశక్తి-కంచికచర్ల: నవరత్నాల పేరుతో ప్రజలకు నామాలు పెట్టిన వైసిపి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. కంచికచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో 1, 2 వార్డుల్లో శుక్రవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజలను చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, పేరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక, నాయకులు రొంపిచర్ల శ్యాం, మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంకల్ప దీక్ష భగ్నం

• వందలాది మందిని అరెస్టు చేసి వివిధ స్టేషన్లకు తరలింపు



ర్యాలీని అడ్డుకుంటున్న పోలీసులు



ర్యాలీని అడ్డుకుంటున్న పోలీసులు



ప్రజాశక్తి - గన్నవరం : సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ పిలుపుమేరకు కృష్ణాజిల్లా గన్నవరం సుందరయ్య విద్యానగర్లో శుక్రవారం చేపట్టిన టీచర్స్ సంకల్ప దీక్ష సభను భగ్నం చేసేందుకు పోలీసులు శతవిధాలా ప్రయత్నించారు. జాతీయ రహదారిపై బారిగేడ్లు అడ్డుగా పెట్టి రాష్ట్రం నలుమూలల నుండి వస్తున్న 230 మంది టీచర్లను పోలీసులు ఎక్కడకిక్కడ అడ్డుకున్నారు. అనంతరం ఉంగుటూరు, ఆత్కూరు, గన్నవరం, పెనమలూరు, కంకిపాడు పోలీసుస్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సంకల్ప దీక్షకు వస్తున్న ఉపాధ్యాయులను రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్ల తదితర ప్రాంతాల్లో అరెస్టు చేసి పలు పోలీసుస్టేషన్లకు తరలించారని అన్నారు. శాంతియుతంగా దీక్ష చేసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించామన్నారు. అయినా ప్రభుత్వం తమను అరెస్టు చేయడం సరికాదని పేర్కొంటూ ఆయా స్టేషన్ల వద్ద ఉపాధ్యాయులు ఆందోళనలు నిర్వహించారు.

సిపిఎస్ రద్దు చేయకపోతే జగన్ గద్దె దిగడం ఖాయం
పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ షాబ్జి

సిపిఎస్ రద్దు చేయకపోతే వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి గద్దె దిగడం ఖాయమని పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ షాబ్జి హెచ్చరించారు. సిపిఎస్ రద్దు చేయాలని గన్నవరంలో చేపట్టిన సంకల్ప దీక్షలో పాల్గొనేందుకు వెళుతున్న ఆయనను కృష్ణాజిల్లా హను మాన్ జంక్షన్లో పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయకుండా కక్ష సాధింపు చర్యలకు దిగడం, అక్రమ అరెస్టులకు పాల్పడడం దుర్మార్గమని మండిపడ్డారు. అరెస్టులతో సంకల్ప దీక్షలను ఆపలేరన్నారు. జిల్లాలు, మండలాల వారీగా దీక్షలు చేస్తూనే ఉంటామని తెలిపారు. పోలీసుల ఒత్తిళ్లకు, అరెస్టులకు ఉపాధ్యాయులు భయపడరన్న విషయాన్ని గుర్తించాలని సూచించారు. ఇది ఒక్క ఉపాధ్యాయుల సమస్య మాత్రమే కాదన్నారు. సిపిఎస్ రద్దుపై టిడిపి అధినేత చంద్రబాబు కూడా తన వైఖరిని స్పష్టం చేయాలని కోరారు. పోరాడి సాధించుకున్న పాత పెన్షన్ విధానం అమలయ్యే వరకు తమ పోరాటం ఆగదన్నారు. అనంతరం అరెస్టయిన ఉపాధ్యాయులు వీరవల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన జరిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపి మూర్తి, అనకాపల్లి జిల్లా నాయకులు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల అరెస్టులు





సిపిఎస్ రద్దు అడిగితే రోడ్డుకీడ్చారు....

ప్రజాశక్తి - గన్నవరం

స్థలం..పెద్ద అవుటపల్లి ఏరియా..

శుక్రవారం, సమయం 11:30 గంటలు..

విషయం...సిపిఎస్ రద్దు కోసం ఉపాధ్యాయులు రాగా, పోలీసులు అడ్డుకోవడంతో ఆందోళనకు దిగారు. అప్పుడు జరిగిన సంభాషణ ఇది..

సార్ వినండీ..పోలీసులు...మీకు వ్యతిరేకులు కాదు.. మిమ్మల్ని అభిమానించి ప్రేమించే వాళ్ళు.. మామాట వినండి.. ఆందోళన చేయవద్దు..మిమ్మల్ని ఏమీ చేయం నమ్మండి.. జీబు ఎక్కండి... అన్నారు హనుమాన్ జంక్షన్ సీఐ అల్లు నరసింహమూర్తి.. దానికి ఉపాధ్యాయులు స్పందిస్తూ..

అయ్యా.. సీఎం జగన్ గారు ఎన్నికల ముందు అదే చెప్పారు.. నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే మీ జీవితాల్లో వెలుగు నింపుతాను అన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పారు. ఇప్పుడు చెయ్యమని అడిగితే పొట్టలో పొడిచారు. నమ్మించి మోసం చేశారు. పోలీసులూ నమ్మి అనుకూలంగా పనిచేస్తే మిమ్మల్ని గుండెల్లో పొడుస్తారు జాగ్రత్త అని హెచ్చరించారు.. శుక్రవారం ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి వద్ద పోలీసులకు, ఉపాధ్యాయులకు మధ్య జరిగిన సంభాషణ అందర్నీ ఆలోచింపజేసింది. సిపిఎస్ రద్దు కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా యుటిఎఫ్ పక్షాన ఉపాధ్యాయులు చిన్న అవుటపల్లి పరిధిలోని సుందరయ్య విద్యానగర్‌లో శుక్రవారం చేపట్టిన సంకల్ప దీక్షలో పాల్గొనేందుకు వస్తుండగా, మార్గం మధ్యలో పెద్ద అవుటపల్లి వద్ద పోలీసులు అడ్డుకొని వారిని అరెస్టు చేశారు. బలవంతంగా ఆటోల్లోనూ, జీబుల్లోనూ ఎక్కించి వివిధ స్టేషన్లకు తరలించారు. ఒక సందర్భంలో ఉపాధ్యాయులు అడ్డం తిరిగి అవుటపల్లి వద్ద రహదారిపై ఆందోళనకు దిగారు. హనుమాన్ జంక్షన్ సిఐ నరసింహమూర్తి, ఆత్కూరు ఎస్సై సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో 30 మంది పోలీసులు ఉపాధ్యాయులను చుట్టుముట్టి బలవంతంగా ఈడ్చిపడేశారు. ప్రైవేటు బస్సుల్లో ఎక్కించి హనుమాన్ జంక్షన్, ఉంగుటూరు, కంకిపాడు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఉపాధ్యాయుల సంకల్ప దీక్ష జరగకుండా చేయడానికి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్‌పి, గన్నవరం డిఎస్‌పి ఆదేశాల మేరకు ఐదుగురు సీఐలు, 10 మంది ఎస్‌ఐలు, 400 మంది పోలీసులు అంపాపురం, ఆత్కూరు టోల్గేట్, చిన్న ఆవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రి, సుందరయ్య విద్యానగర్, వేపగుంట రోడ్డు, గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో మొహరించి కార్లు, బస్సులు, ఆటోలు తనిఖీలు చేశారు. అనుమానం వచ్చిన ప్రతి ఒక్కరినీ ప్రశ్నించి టీచర్లయితే వెంటనే అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారు. ఉభయ గోదావరి జిల్లాలు, విశాఖ, శ్రీకాకుళం ప్రాంతాల నుండి వస్తున్న వారిని టోల్‌గేట్ వద్ద అడ్డుకుని అరెస్టు చేశారు. ప్రతి వాహనాన్నీ జల్లెడ పట్టారు. అక్కడ తప్పుకొని వచ్చిన వారిని చిన్న అవుటపల్లి సిద్ధార్థ ఆస్పత్రి వద్ద అడ్డుకున్నారున. కొంతమంది పెద్ద అవుటపల్లి వద్ద ఆగిపోయి ఆందోళనకు వెళుతుండగా హనుమాన్ జంక్షన్ సిఐ ఆధ్వర్యంలో అరెస్టు చేశారు. విజయవాడ, గుంటూరు, ఇతర ప్రాంతాల నుండి వస్తున్న వారిని గన్నవరంలో అడ్డుకున్నారు. సభా ప్రాంగణం వద్ద డిఎస్‌పి విజయ్ పాల్ ఆధ్వర్యంలో గన్నవరం సీఐ పి.కనకారావు నేతత్వంలో వందలాది మంది పోలీసులు పహారాకాశారు. అనుమానం వచ్చిన ప్రతి ఒక్క ఒక్కరినీ ప్రశ్నించారు. మాస్టార్..అంటే చాలు పట్టుకోండి స్టేషన్‌కు తీసుకెళ్లండి డిఎస్‌పి ఆదేశించారు. ఉపాధ్యాయులకు సంఘీభావంగా మాట్లాడిన సిఐటియు కృష్ణాజిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వై. నరసింహారావును కూడా పోలీసులు అరెస్టు చేసి కంకిపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఉపాధ్యాయులతో పోలీస్ స్టేషన్లు నిండిపోయాయి. అయినా ఆయా పోలీసుస్టేషన్ల వద్ద సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు ఆందోళనకు దిగారు. యుటిఎఫ్ రాష్ట్ర, ఆయా జిల్లాల నాయకులు పాల్గొన్నారు. అడుగడుగునా పోలీసు నిర్బంధాలు పెట్టినా కొంతమంది వారిని దాటుకుని సభాస్థలి ప్రాంతం వరకూ వచ్చారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కెఎస్‌ఎస్ ప్రసాద్, గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, కోశాధికారి బి.గోపి మూర్తి, రాష్ట్ర కార్యదర్శులు ఎస్‌పి.మనోహర్ కుమార్, ఎ.కష్ణ సుందర్రావు, యుటిఎఫ్ కష్ణాజిల్లా అధ్యక్షులు లెనిన్ బాబు, ప్రధాన కార్యదర్శి కనకారావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సుందరయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు ఉన్నారు. వీరందరినీ పెద అవుటుపల్లి వద్ద అరెస్టు చేసి ఉంగుటూరు, వీరవల్లి, హనుమాన్ జంక్షన్, కంకిపాడు, గన్నవరం, పెనమలూరు పోలీస్ స్టేషన్లకు తరలించారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత వారిని వ్యక్తిగత పూచీకత్తుపై అందరినీ విడుదల చేశారు. అక్రమ అరెస్టులను యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం తీవ్రంగా ఖండించింది. మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు ఆయా పోలీస్ స్టేషన్లకు వెళ్లి ఉపాధ్యాయులను పరామర్శించారు.

పోలీస్ స్టేషన్లో వద్ద ఆందోళన
ఉపాధ్యాయులతో నిండిన పోలీస్ స్టేషన్లు

గన్నవరం సంకల్పదీక్షకు హాజరైెందకు వచ్చిన ఉపాధ్యాయల అరెస్టులతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. వీరవల్లి, ఆత్కూరు, గన్నవరం, ఉంగుటూరు, హనుమాన్ జంక్షన్‌తోపాటు అన్ని పోలీసుస్టేషన్లు ఉపాధ్యాయలతో నిండిపోయాయి. సిపిఎస్‌ను రద్దు చేయాలని నినాదాలు హోరెత్తాయి. సీఎం పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఉపాధ్యాయులు హెచ్చరించారు.



పెనమలూరు పిఎస్‌లో సిఐతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర నేత వై.వెంకటేశ్వరరావు



ఉపాధ్యాయుల అరెస్టులు



ఉపాధ్యాయుల అరెస్టు చేసి స్టేషన్లకు తీసుకెళుతున్న దృశ్యం





సిఐటియు జిల్లా మాజీ నేత వై.నరసింహారావు అరెస్టు దృశ్యం



ఉంగుటూరు పిఎస్ వద్ద ఉపాధ్యాయుల ఆందోళన

పెనమలూరు, కంకిపాడు స్టేషన్లలో ఉపాధ్యాయులను పరామర్శించిన వి.శ్రీనివాసరావు

పెనమలూరు : సంకల్ప దీక్షలో పాల్గొనేందుకు వచ్చి అరెస్టయి కృష్ణాజిల్లా పెనమలూరు, కంకిపాడు పోలీసుస్టేషన్లో ఉన్న ఉపాధ్యాయులను శుక్రవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు శుక్రవారం పరామర్శించారు. స్టేషన్లో ఉన్న ఉపాధ్యాయులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పెనమలూరు సిఐతో శ్రీనివాసరావు మాట్లాడి ఉపాధ్యాయులను విడుదల చేయించారు. ఉపాధ్యాయుల సంకల్ప దీక్షకు తమ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలని కోరారు. ఉద్యమాలను అణచేకొద్దీ ఇంకా ఉధృతమవుతాయని, ఇది ప్రభుత్వానికి మంచిదికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కృష్ణాజిల్లా కార్యదర్శి షేక్ ఖాసీం, సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, ఐద్వా మండల కార్యదర్శి పుసులూరి పాతాళలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



జగనన్న కాలనీల్లో ప్రభుత్వం ఇళ్లు కట్టించాలి: సిపిఎం

పెనమలూరు : జగనన్న కాలనీల్లో ప్రభుత్వమే ఇళ్లు కట్టించి ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. పెనమలూరు మండలం వణుకురు గ్రామ వైఎస్ఆర్ కాలనీలో పలువురు లబ్ధిదారుల సమస్యలను సిపిఎం అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి మెటీరియల్ రూపంలో రూ.1.80 లక్షలు ఇస్తోందని, అయితే ఈ డబ్బుతో ఫౌండేషన్ పని కూడా కావడంలేదని అన్నారు. కానీ అధికారులు వెంటనే ఇంటి పనులు పూర్తి చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. లేని పక్షంలో రుణం రాదని చెబుతున్నారని పేర్కొన్నారు. స్థలాలను వెనక్కి తీసుకుంటామని బెదిరిస్తున్నారని సిపిఎం నేతల వద్ద వాపోయారు. ఈ సందర్భంగా సిపిఎం పెనమలూరు మండల నాయకులు షేక్ ఖాసీం మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు స్థలం ఇచ్చినా ఇల్లు కట్టుకునే పరిస్థితి లేకుండా పోతోందన్నారు. ఇల్లు పూర్తి చేయాలంటే లబ్ధిదారులు సుమారు నాలుగైదు లక్షలు అప్పు చేయాల్సి వస్తోందన్నారు. అందువల్ల ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, సిపిఎం వణుకూరు గ్రామ నాయకులు జవనపుడి వెంకటేశ్వరరావు, ఐద్వా మండల కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి, వణుకూరు నాయకురాలు కాట్రగడ్డ నాగమణి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టిలను నిరాశ పరచిన కేంద్ర బడ్జెట్: డిబిఎస్‌యు

ప్రజాశక్తి - విజయవాడ : దళిత ఆదివాసి బడ్జెట్ విశ్లేషణ నివేదిక పుస్తకాన్ని శుక్రవారం దళిత బహుజన శ్రామిక యూనియన్ (డిబిఎస్‌యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.చిట్టిబాబు ఆవిష్కరించారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పి.చిట్టిబాబు మాట్లాడుతూ సమ్మిళిత అభివద్ధి అని ఎంతో ఆర్భాటంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని, కానీ ఈ బడ్జెట్ ఎస్‌సి, ఎస్‌టిలను తీవ్ర నిరాశకు గురిచేసిందని అన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రజా కేంద్రీకత సమస్యలను పరిష్కరించబోదన్నారు. మొత్తం కేంద్ర 2023-24 వార్షిక బడ్జెట్ రూ.49,90,842.73 కోట్లలో జాదేవు కమిషన్ సూచనల ప్రకారం ఎస్‌సిలకు రూ.2,03,991 కోట్లు కేటాయించాల్సి ఉందన్నారు. కానీ 1,59,126.22 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఎస్‌టిలకు రూ.1,15,672 కోట్లు కేటాయించాల్సిఉండగా, రూ.1,19,509.87 కోట్లు మాత్రమే కేటాయించారని పేర్కొన్నారున. వీటిలో దళితులకు నేరుగా ఉపయోగపడే నిధులు రూ.30,475 కోట్లు కాగా, గిరిజనులకు రూ.24,384 కోట్లని అన్నారు. ఈ నేపథ్యంలో దళిత ఆదివాసీల్లో ఆర్థిక అసమానతలను రూపుమాపడానికి కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు, డిబిఎస్‌యు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కెసిహెచ్.బంగారురాజు, డొమెస్టిక్ వర్కర్స్ ఫెడరేషన్ కన్వీనర్ లలిత, కోలారాణి, ఆంధ్రప్రదేశ్ రెల్లి కుల సంక్షేమ సంఘం ప్రతినిధి శీరంశెట్టి నాగేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ గల పేద విద్యార్థులకు భరోసా 'జగనన్న విదేశీ విద్య దీవెన' :డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలనే ఆసక్తి ఉన్న ప్రావీణ్యం గల విద్యార్థులకు పేదరికం అడ్డుకాకుండా జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం గొప్ప ఆర్థిక భరోసాగా ఉంటుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, అగ్రవర్ణాల పేద విద్యార్థులకు విదేశాల్లోని టాప్ 200 యూనివర్సిటీలో ఉన్నత విద్యా కోర్సులు అభ్యసించేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జగనన్న విదేశీ విద్యా దీవెన' పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా అడ్మిషన్లు పొందిన 213 మందికి మొదటి విడత సహాయంగా రు19.95 కోట్లను శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన కార్యాలయం నుండి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలో జమ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి తిలకించిన జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు జిల్లాకు సంబంధించి 17 మంది లబ్ధిదారులకు కోటీ 46 లక్షల 43 వేల 708 రూపాయల చెక్కును శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి అందజేశారు. ఈకార్యక్రమంలో ఇంకా శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్, రుహుల్లా, టి.కల్పలతా రెడ్డి, డిప్యూటీ మేయర్ అవుతు శైలజ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ ఎం.శివరామకష్ణ, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, బట్రాజు కార్పొరేషన్ చైర్మన్ గీతాంజలి దేవి, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ తాతినేని పద్మావతి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

విరివిగా వ్యవసాయ రుణాలివ్వండి : కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కష్ణా) : రైతులకు విరివిగా వ్యవసాయ రుణాలు ఇవ్వాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా బ్యాంకర్లను కోరారు. శుక్రవారం మచిలీపట్నంలోని కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో 2022-23 సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన రుణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) నిర్ధారణపై కలెక్టర్ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో పంటల వారీగా పెరుగుతున్న ఖర్చులు, బయట వడ్డీ వ్యాపారుల నుంచి పొందే రుణాల కారణంగా రైతులపై పడే రుణ భారాన్ని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ దష్టిలో ఉంచుకుని బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. కౌలు రైతులకు సైతం సాధారణ రైతుల తరహాలో రుణాలు ఇవ్వాలన్నారు. పంట రుణాల రెన్యువల్ సమయంలో వడ్డీతో సహా మొత్తం సొమ్ము కట్టాలని కోరడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో కేవలం వడ్డీ కట్టించుకుని రుణాలు రెన్యూవల్ చేయాలని విజ్ఞప్తి చేశారు. బ్యాంకర్లు, స్వచ్ఛంద సేవా సంస్థల సలహాలు, సూచనల ఆధారంగా వివిధ పంటలకు 'స్కేల్ ఆఫ్ ఫైనాన్స్' అంచనాలు రూపొందించారు. అలాగే వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖకు చెందిన ఉమ్మడిజిల్లా అధికారులు, బ్యాంకర్లు, కేవీకే శాస్త్రవేత్తలతో అన్ని రకాల రైతుల గురించి చర్చించారు. పంట పరిమితులతోపాటు ఆక్వా, డెయిరీ, ఉద్యాన రంగంలో రుణ పరిమితులపై ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెడీసీసీ బ్యాంకు ఛైర్మెన్ తన్నీరు నాగేశ్వరరావు, నాబార్డు డీడీఎం విశాంత్ చౌసల్ కర్, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్‌రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ శ్రీనివాసరావు, ఎల్డీఎం సాయిరాంతోపాటు డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్, మెప్మా పీడీ పిఎస్‌వి ప్రసాద్, వరి రైతు ప్రభాకర్, ఆయిల్ ఫామ్ రైతు బొబ్బా వీర రాఘవరావు, పలు బ్యాంకుల ప్రతినిధులు, వ్యవసాయ సంబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

త్రివేణి కళాశాల విద్యార్థులకు సిపిఆర్‌పై శిక్షణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్థానిక త్రివేణి మహిళా డిగ్రీ కళాశాలలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సిపిఆర్‌పై శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా డిజాస్టర్ మేనేజర్మెంట్ కోఆర్డినేటర్ రాధికాలశోక్ మాట్లాడుతూ ప్రస్తుతమున్న బిజీ జీవితంలో గుండెపోటు వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారు దీని బారిన పడిప్రాణాలను కోల్పోవడం, ఇలా గుండెపోటు వచ్చిన సందర్భంలో ప్రాథమిక చికిత్సచేయడం ద్వారా కొంత మంది ప్రాణాలనైనా కాపాడిన వారమవుతామన్న ఉద్దేశంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా చైర్మన్ డాక్టర్ జి.సమరం సూచనలతో ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ంండు శిక్షణా కార్యక్రమాల్లో 80 మంది పాల్గొన్నారని తెలిపారు. వవర్ పాయింట్,ప్రాక్టికల్ ద్వారా సిపిఆర్ గురించి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఆఫ్ ఇండియా కోఆర్డినేటర్ కె.శివయ్య పాల్గొన్నారు.

పట్టాదారు పాసుపుస్తకము పోయినది

ఎన్‌టీఆర్ జిల్లా, నందిగామ మండలం లచ్చపాలెం గ్రామం కాపురస్తులు నల్లాని శ్రీనివాసరావు తండ్రి వెంకయ్య పట్టాదారు పాసుపుస్తకము, టైటిల్ డీడ్ పోయినవి. పాసుపుస్తకము నెం.440465. పట్టా నెం.199. లచ్చపాలెం రెవెన్యూ పరిధిలో సర్వే నెం.84లో య.1.00 మెరక భూమి కలదు. జిరాక్స్ నిమిత్తం 2023, జనవరి 27న నందిగామ గాంధీ సెంటర్ కు బైక్ పై వస్తుండగా,మార్గ మధ్యలో పాసుపుస్తకము,టైటిల్ డీడ్స్ ఒరిజనల్స్ జారిపోయినవి. సదరు పట్టాదారు పాసుపుస్తకము,టైటిల్ డీడ్ దొరికిన వారు సెల్ నెం.9550824766 కు ఫోన్ చేసి అందజేయగలరు.తగిన పారితోషికము ఇవ్వబడును. ఇట్లు నల్లాని శ్రీనివాసరావు, తండ్రి వెంకయ్య, లచ్చపాలెం, నందిగామ మండలం, ఎన్‌టీఆర్ జిల్లా.

ప్రకటన

మహారాజశ్రీ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు, అవనిగడ్డ
ఓ.యస్.నెం. 40/2022

బిట్వీన్
బొడ్డు అరుణకుమారి ... వాది
మరియు
సిరివెళ్ల పాప మరియు ఇతరులు ... ప్రతివాదులు

అడ్రస్సు :
1) సిరివెళ్ల పాప, భర్త : లేటు సౌభద్రయ్య, డోర్ నెం.2-105, ఉత్తర సిరివోలు లంక, మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా.
2) సిరివెళ్ల వెంకట రాంబాబు, తండ్రి : లేటు సౌభద్రయ్య, డోర్ నెం.2-105, ఉత్తర సిరివోలు లంక, మోపిదేవి మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపిననూ తీసుకొనక, కాలయాపన చేయుచున్నందున, ఈ వార్తాపత్రిక ద్వారా మీకు తెలియజేయమని ది.17-02-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, మీ లాయరుగారి ద్వారా గానీ హాజరయి మీ అభ్యంతరములు, ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనియెడల ఈ దావాను మీ పరోక్షముగా తీర్మానించబడును.

(బై కోర్టు ఆర్డరు)

వాయిదాతేది: 17-02-2023

బొడ్డు కరుణేంద్రరావు,
మరీదు శశిధర్,
న్యాయవాదులు,
ఎన్.ఎస్.ఎం. స్కూల్‌రోడ్డు, పటమట,
విజయవాడ- 520 010
సెల్ : 93912 77454

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
విజయవాడ
I.A. NO. 566 OF 2021
IN O.S. NO.302 OF 2015

Between:
Bommareddy Lakshmi
- **Pettioner/ Plaintiff**

AND

M/s Anjali Drugs India Pvt. LRTD And Others -Respondents/Defendants

Proposed / Respondents / Defendants:
5. BommaReddy Sushmitha,W/o. Late. Srinivasa Reddy, Hindu, Aged 42 Years, R/o. Bhadrrajupalem, 521163, Thotlavalluru Mandal, Krishna District.
6. Bommareddy Vamsi Naga Krishna Reddy, S/o. Late. Srinivasa Reddy, Hindu, Aged 13 Years, R/o. Bhadrrajupalem, 521163, Thotlavalluru Mandal, Krishna District.

పై నెంబరు దావా నందు వాది, ప్రతివాదుల పై, దావా దాఖలు చేసి తదుపరి మిమ్ములను కూడా ప్రోపొజ్డ్ ప్రతివాదులుగా చేర్చుమని కోరుతూ దాఖలు చేసియున్నందున సదరు ఐ.ఏ. నోటీసు నిమిత్తం పైకోర్టు వారు ది.28-02-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున ది.28-02-2023వ తేదీన పైకోర్టు వారి ఎదుట ఉదయం గం.10.30.ని॥లకు స్వయంగా గాని , అడ్వకేటు ద్వారా గాని, హాజరై తమకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా ది: 28-02-2023

(BY ORDER OF COURT)

GVNNSN MURTHY,
K.Prakash Rao,
Advocate for Pettioner/ Plaintiff
Vijayawada , 9346028403

In the Court of the III Add Junior Civil Judge Vijayawada
OS No. 438/2020

Between:
M/s. Lingamallu Silks
Rep by 9th Prop: L.V.Sailesh Kumar
- **Plaintiff**

And Sri Venkateswara Sai Cloth Showroom - **Defendant**

Defendant:
Sri Venkateswara Sai Cloth Show Room
Prop: CH. Venkateswara Rao, Main Road, Kumbhampadu - 522426, NTR. District.

Take notice that the above suit is punished to dt. 16-03-2023 and you are hereby inform to appear before the honble court on Dt.16-03-2023 at 10.30AM either in Person or through an Advocate, If you fail to attened the Honble Court on that day the suit will be disnnsed expante against you.

(By order of the Honble Court)

CH. Damodara Rao
Advocate for Plaintiff
9393999545

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు
విజయవాడ
O.S.NO. 296 OF 2015

Between:
Bommareddy Mallikarjuna Reddy
...**Plaintiff**

AND

M/s Anjali Drugs India Pvt. LRTD And Others ...**Defendants**

Proposed / Defendants:-
5. BommaReddy Sushmitha,W/o. Late. Srinivasa Reddy, Hindu, Aged 42 Years, R/o. Bhadrrajupalem, 521163, Thotlavalluru Mandal, Krishna District.
6. Bommareddy Vamsi Naga Krishna Reddy, S/o. Late. Srinivasa Reddy, Hindu, Aged 13 Years, R/o. Bhadrrajupalem, 521163, Thotlavalluru Mandal, Krishna Dt.

పై నెంబరు దావా నందు వాది, ప్రతివాదులపై, దావా దాఖలు చేసి తదుపరి మిమ్ములను కూడా ప్రోపొజ్డ్ ప్రతివాదులుగా చేసియున్నందున మీ హాజరు నిమిత్తం పైకోర్టు వారు ది.28-02-2023వ తేదికి వాయిదా వేసినారు. కావున ది.28-02-2023వ తేదిన పైకోర్టు వారి ఎదుట ఉదయం గం.10.30 ని॥లకు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరై తమకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించెదరని యిందుమూలముగా తెలియచేయడమైనది.

వాయిదా ది: 28-02-2023

(BY ORDER OF COURT)

GVNNSN MURTHY,
K.Prakash Rao,
Advocate for Plaintiff
Vijayawada , 9346028403

IN THE COURT OF THE IVth ADDL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.No.1070/2017 in I.A.No.730/2017

Between:-
Pakalapati Ratna Krupa Sekhar
S/o Kalyana Sundara Rao,
D.No.32-34-8/B, Lalithamma Street,
Machavaram, Vijayawada-4. ...Plaintiff

And

Satyala Anasuya, W/o Late Pandu Ranga Rao, ...Defendents

Defendent No.7: Pakalapati Jaya Kumari, W/o Late Ratna Raju.
Defendent No.8: Pakalapati Ramya, D/o Late Ratna Raju.
Defendent No.9: Pakalapati Teja, D/o Late Ratna Raju.

పై ముగ్గురు ప్రతివాదులు ఈ డోర్.నెం. 32-34-8/B, లలితమ్మ వీధి, మాచవరం, విజయవాడ-4 నివాసంలో ఉంటారు.

పై నెంబరు దావాలో 7, 8, 9 వ ప్రతివాదులు అయిన పాకలపాటి జయకుమారి, పాకలపాటి రమ్య, పాకలపాటి తేజ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది.06-02-2023 వ తేదిన వాయిదా వేసియున్నారు. సదరు 7, 8, 9 వ ప్రతివాదులు ది.06-02-2023 ఉదయం గం.10-30ని॥లకు శ్రీకోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(By Order Of The Hon ble Court)

వాయిదా:06-02-2023

P.Seshu Mohan,
Y.Koteswara Rao,
Advocates,
#32-26-68, Near S.R.R College,
Sunkara Venkateswara Rao Street,
Machavaram, Vijayawada-520004
Cell:9866832029.

In the Court of the III Additional Senior Civil Judge at Vijayawada
E.A.NO. 77/2022 IN
E.P. NO. 48/2021 IN O.S. NO. 1187/2007

Between:
Ch. Sai Sada Siva Subrahmanyam
- **Decree Holder**

And

Gadde Venkata Sambasiva Rao & Aear
- **Judgement Debtors**

J.Dr.No.1. Gadde Venkata Samba Siva Rao
S/o. Narasimha Rao, R/o. D.No. 67-10-6, 1st Floor, Darsipet, Patamatalanka, Vijayawada-10.
J.DR.No. 2. Gadde Padmavathi, W/o. G,Venkata Samba Siva Rao, R/o. D.No. 67-10-6, 1st Floor, Darsipet, Patamatalanka, Vijayawada-10.

పై నెంబరు ఇ.ఎ.లో జె.డి.ఆర్.కు నోటీసులను శ్రీకోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున సదరు జె.డి.ఆర్‌స్ ది.10.02-2023 ఉదయం 10.30ని॥లకు శ్రీకోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తేలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా: 10-02-2023

B.Bhuvana Chandra Reddy,
Advocate
Satyanarayanapuram,
Vijayawada-11. Ph: 8978033475

గ్రామపంచాయతీ - నున్న
విజయవాడ రూరల్ మండలం

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.11/2023 **తేది : 03-02-2023**

విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామపంచాయతీ నందు 2023-24 సం॥నకు ప్రజారోగ్య, నీటి సరఫరా సామాగ్రి సరఫరా చేయుటకు మరియు రేటు కాంట్రాక్టు పద్ధతిపై పారిశుధ్య, మంచినీటి సరఫరా, వీధి దీపముల రిపేర్లు మరియు పంచాయతీ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణ పనులు చేయుటకు ఈ క్రింద వివరించిన విధముగా (విడివిడిగా) ది. 13-02-2023వ తేదీ సోమవారం మధ్యాహ్నం గం.12-00ల వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం.12-30 ని.ల నుండి హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరుదారు టెండర్‌తో పాటు పంచాయతీ నందు టెండర్ డిపాజిట్ చెల్లించి పొందిన రశీదు టెండర్‌తో పాటు దాఖలు చేసి జతపరిచి సమర్పించవలెను. మిగిలిన విషయములు తెలుసుకొనుటకు కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	కావలసినవారు	డిపాజిట్లు
1.	పారిశుధ్య పనులు నిర్వహించుటకు	44 మంది	ఒక్కొక్కరికి రూ.200/-లు చొప్పున
2.	నీటి సరఫరా పనులు నిర్వహించుటకు	5 మంది	ఒక్కొక్కరికి రూ.200/-లు చొప్పున
3.	వీధి దీపముల రిపేర్లు నిర్వహణకు	ఇద్దరు	ఒక్కొక్కరికి రూ.200/-లు చొప్పున
4.	ఆర్.ఓ. ప్లాంట్ నిర్వహణకు	ఇద్దరు	ఒక్కొక్కరికి రూ.200/-లు చొప్పున
5.	2023-24 సం॥ ప్రజారోగ్య సామాగ్రి సరఫరా చేయుట	--	రూ.1000
6.	2023-24 సం॥ నీటి సరఫరా విడి భాగములు సరఫరా చేయుట	--	రూ.1000
7.	2023-24 సం॥ ఎలక్ట్రికల్ విడి భాగముల సామాగ్రి సరఫరా చేయుట	--	రూ.1000

గమనిక: పంచాయతీ నియమ నిబంధనలు అమలులో వుండును. నిధుల సౌలభ్యమును బట్టి పేమెంట్ చేయబడును.

సం/- జి.టి.వి.రమణ
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, నున్న.

ఆర్‌బికెలను సద్వినియోగం చేసుకోవాలి

మచిలీపట్నం రూరల్ : ప్రతి నెలా మొదటి శుక్రవారం రాష్ట్రస్థాయిలో జరిగే గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశంలో భాగంగా మచిలీపట్నం మండలంలోని అన్ని ఆర్బికేల పరిధిలో సమావేశాలు జరిగాయి. మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో మేకవాని పాలెం జరిగిన సమావేశం లో సలహా మండలి అధ్యక్షులు మేక వెంకటరత్నం అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్బికేలను రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ స్థాయిలో రైతులకు సేవలందించేందుకే ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేసిందన్నారు. మండల వ్యవసాయాధికారి జి.వి.శివప్రసాద్ మాట్లాడారు. పులిగడ్డ సురేంద్ర, ఎం.నాగేంద్ర, కొల్లు సురేష్, వి ఏ ఏ మహా, వెటర్నరీ అసిస్టెంట్ ప్రతిభ పాల్గొన్నారు.

డాక్టర్, సర్వేయర్, ఎపిఒకు సత్కారం

పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలో ఉత్తమ సేవలు అందించిన వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పద్మజ, మండల సర్వేయర్ మణికుమార్, జాతీయ ఉపాధి హామీ ఎపిఒ వెంకటేశ్వరరెడ్డిలను పలువురు వైసిపి నాయకులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇటీవల మచిలీపట్నంలో జరిగిన ప్రత్యేక



సత్కరిస్తున్న వైసిపి నాయకులు

కార్యక్రమంలో వీరి ముగ్గురికి కలెక్టర్ పి.రంజిత్‌భాష ప్రతిభాపురస్కారాలను అందజేసిన విషయం తెలిసిందే. శుక్రవారంనాడు మండల పరిషత్ అభివద్ధి కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో వైసిపి నాయకులు పాతూరు చంద్రపాల్, మన్నె కిషోర్, బొల్లా రాంబాబు, మారపాక మహేశ్వరరావు, పెద్దలు పాల్గొన్నారు.

ప్రవీణ్‌కు రాష్ట్రస్థాయిలో తృతీయస్థానం

పమిడిముక్కల : ఇటీవల భీమవరంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కిప్పింగ్ పోటీల్లో పమిడిముక్కల మండలం తాడంకి ఉన్నత పాఠశాలకు చెందిన ఆరోతరగతి విద్యార్థి ప్రవీణ్ తృతీయస్థానంలో నిలిచాడు. శుక్రవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రవీణ్‌ను తాడంకి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద కాంత అభినందించారు. పాఠశాల అభివద్ధి కమిటీ నుంచి కేశవ, ఉపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో నిరసన

పెదపారుపూడి : అంబేద్కర్ విదేశీ విద్య పథకం పేరు మార్చి జగనన్న విదేశీ విద్యా దీవెనగా పేరు మార్చటాన్ని నిరశిస్తూ టిడిపి ఆధ్వర్యంలో పెదపారుపూడి మండలంలోని మోపర్రులో 'ఇదేం ఖర్మ' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలను అవలంభిస్తోందని విమర్శించారు. 200 విదేశీ యూనివర్శిటీల్లో సీట్లు పొందిన 213 మంది విద్యార్థులకు రూ.1950 కోట్లను ఖర్చుపెట్టి పబ్లిసిటీకి ఆరేడు కోట్లు ఖర్చు పెట్టారన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి), నాయకులు ఉజ్జినేని అనిల్, ఉజ్జినేని చంద్రశేఖర్, రంగారావు, రాజేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు బానిసలు కావొద్దు

ఘంటసాల : యువత మత్తుకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చల్లపల్లి సిఐ బి.భీమేశ్వర రవికుమార్ విద్యార్థులకు సూచించారు. ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు డిఎస్పి మహబూబ్ బాషా పర్యవేక్షణలో ఘంటసాలలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు శుక్రవారం మత్తు పదార్థాలపై, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సత్యప్రియ లలిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కీచక ఎపిఎంను శిక్షించాలి

బాధితురాలికి అండగా మహిళల ధర్నా



నిరసనలో పాల్గొన్న మహిళలు

ప్రజాశక్తి - మొవ్వ

మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎపిఎం అసభ్య ప్రవర్తన, వేధింపులపై కార్యాలయ మహిళా అకౌంటెంట్ జె.సునీత డిఆర్ డిఎ అధికారులకు ఫిర్యాదు చేసింది. బాధిత మహిళ తాను గత 12 సంవత్సరాలుగా మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో పనిచేస్తున్నానని పేర్కొంది. ఎపిఎం సుబ్బారావు జనవరి 23న ఎంఎస్ రికార్డులు చూడాలని తన ఆఫీసు గదికి పిలిచారని పేర్కొన్నారు. తాను వెళ్లి రికార్డులు చూపిస్తుండగా ఇల్లు ఎంతవరకు కట్టావు ఏవి ఫోటోలు చూపించమని ఫోన్ లాక్కున్నారని పేర్కొన్నారు. పక్కకు వచ్చి రికార్డులు చూపించమని చేయి పట్టుకు లాగి అసభ్యంగా ప్రవర్తించి బలవంత పెట్టగా తాను భయంతో బయటకు వచ్చేసినట్లు బాధిత మహిళ పేర్కొంది. ఎపిఎం బయటకు వచ్చి నీ ఫోన్ తిరిగి ఇవ్వను,నాకు ఎంఎల్ఎ, పిఒ ఆఫీసుల్లో పరపతి ఉంది. మాట వినకుంటే ఉద్యోగం తీసేయిస్తానని బెదిరించారని వాపోయింది. తిరిగి 25న ఐదో తేదీ సాయంత్రం సిబ్బంది సమీక్షా సమావేశం నిర్వహించిన ఎపిఎం తనను మరోసారి ఇబ్బంది పెట్టారని కన్నీటి పర్యంతమయ్యారు. సమావేశం అనంతరం తాను బస్సు కోసం ఎదురుచూస్తుండగా ఫోన్ చేసి అభిప్రాయం అడిగారని ఆఫీసు విషయాలు టెలిగ్రామ్ గ్రూపులో మెసేజ్ చేయాలని ఎవరి విషయాలు వారినే అడగాలని రాత్రివేళ ఫోన్ చేసి ఇబ్బంది పెట్టొద్దని సూచించినట్లు వివరించింది. తాను అకౌంటెంట్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో రూ.3 లక్షలకుపైగా అభయహస్తం డబ్బులు ఎపిఎం దగ్గర వ్యక్తుల ఖాతాలకు బదిలీ కావడం గుర్తించి అడిగారని తెలిపారు. తనకు రూ.30వేలతు ఇస్తానని ఆశపెట్టారనీ, అయినా తాను సదరు విషయాన్ని అప్పటి చల్లపల్లి క్లస్టర్ ఏసీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన పిఒకి లేఖ రాశారని తెలిపింది. ఈ వ్యవహారంపై పిఒ కార్యాలయంలో ఎపిఎం తన పరపతి ఉపయోగించారని ఆరోపించింది. 2022-2023లో ఆభయహస్తం డబ్బులు పూర్తిగా జమ చేయలేదని ఎపిఎం చేస్తున్న ఆర్థిక అవకతవకలు, వేధింపులపై చర్యలు తీసుకోవాలని పలువురు మహిళా సిబ్బందితో కలిసి బందరు డిఆర్‌డిఎ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని పిడి హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. ఈమేరకు వినతిపత్రాన్ని పిడి పిఎస్ఆర్ ప్రసాద్‌కు అందజేశారు. ఎపిఎం సుబ్బారావుపై వచ్చిన ఆరోపణలపై నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు ఓ మహిళా అధికారిని విచారణాధికారిగా నియమించినట్లు తెలుస్తోంది.

కెఆర్‌యులో ఎంసిఎ ఫ్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా యూనివర్శిటీలో నూతనంగా చేరిన ఎంసిఎ విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఫ్రెషర్స్ డే నిర్వహించారు.ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపకులపతి కె.రామమోహనరావు మాట్లాడారు. ప్రణాళికాబద్ధంగా చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చునన్నారు. విద్యార్థి కేవలం తరగతులకే పరిమితం కాకుండా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు. జాబ్ సాధించటంలో కంప్యూటర్ సైన్స్ విభాగధిపతి ఆర్.కిరణ్ కుమార్ మాట్లాడుతూ యూనివర్శిటీలో ఎంసిఎ విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఇప్పటికే సమకూర్చామని వాటిని వినియోగించుకొని ఉన్నత స్థానానికి విద్యార్థులు చేరాలని ఆకాంక్షించారు. యూనివర్శిటీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ వై. కే. సుందర కృష్ణ, డాక్టర్ విజయ కుమారి మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. రామిరెడ్డి, ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్‌బాబు రెడ్డి, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ రామశేఖర్ రెడ్డి, ఇతర అధ్యాపక, అధ్యాపాకేతర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విసి రామమోహనరావు

పాలనలో తేడాను గమనించండి : జోగి

గూడూరు : రాష్ట్ర సంక్షేమాభివృద్ధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు, గత ప్రభుత్వ పాలనకు తేడాను గమనించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా గ్రామస్తులకు అందిస్తున్న లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.గూడూరు ఎంపిపి సంగా మధుసూధనరావు, గూడూరు జెడ్పీటీసీ వేముల సురేష్, వెంకట రంగబాబు, సర్పంచి బొర్రా సాంబయ్య, గూడూరు మండల వైసిపి అధ్యక్షులు తలుపుల కృష్ణారావు, కారుమంచి కామేశ్వరరావు, మురాల వెంకటప్పయ్య, పర్ణం మహాలక్ష్మి నాయుడు, గూడూరు ఎంపీడీవో డి.సుబ్బారావు, తహశీల్దార్ బి.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

రీసర్వేతో భూములకు మరింత రక్షణ : తహశీల్దార్

పమిడిముక్కల : రాష్ట్రప్రభుత్వం నూతనంగా చేపట్టిన రీ సర్వే ద్వారా భూములకు మంచి కొలతలు ఖచ్చితంగా వస్తాయని, వాటికి మరింత రక్షణ ఏర్పడుతుందని పమిడిముక్కల మండల ఇన్‌ఛార్జి తహశీల్దార్ కట్టా వెంకట శివయ్య అన్నారు శుక్రవారంనాడు పమిడిముక్కల మండలంలోని హనుమంతపురంలో జరుగుతున్న రీ సర్వే పనులను ఆయన పరిశీలించారు. ఆర్ఐ కొడాలి యేసుపాదం, వైసిపి నాయకులు శొంటి వెంకటేశ్వరావు, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, హనుమంతపురం సర్పంచ్ కలపాల రాంబాబు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వేణుగోపాలుని బ్రహ్మోత్సవాలు

మొవ్వ : మొవ్వ గ్రామంలోని శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, స్వామివారిని పెండ్లికుమారుని,అమ్మవార్లను పెండ్లి కుమార్తెలను వైఖానస ఆగమ శాస్త్ర పద్ధతిలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం మహాకవి క్షేత్రయ్య ఆరాధన, గ్రామోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భాలయంలో కొలువైన మూలవిరాట్ లకు ,ఉత్సవ మూర్తులకు చేసిన విశేషపష్పాలంకరణలు ఆకట్టుకున్నాయి.

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత : నాగిరెడ్డి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

భూ రక్ష, భూహక్కు కార్యక్రమాల ద్వారా రైతులకు మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ వైస్ ఛైర్మన్ నాగిరెడ్డి అన్నారు. మండలంలోని కవుతరం గ్రామంలో భూ రక్ష, భూ హక్కు జరుగుతున్న సర్వే గురించి రైతులతో శుక్రవారం చర్చించారు. ఈ సందర్భంగా కవుతరం పిఎసిఎస్ బ్యాంకు ను, రైతు భరోసా కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన భూ రక్ష..భూ హక్కు కార్యక్రమాలకు రైతులు సహకరించాలని కోరారు. రైతులకు ఎలాంటి లోటుపాట్లు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పిఎసిఎస్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడం అభినందనీయమన్నారు. అధిక టర్నోవర్ చేస్తూ ప్రతి సంవత్సరం సభ్యులందరికీ డివిడెంట్లు అందించడం మరింత సంతోషకరమని అన్నారు. బ్యాంకు అధ్యక్షులు వడ్లమూడి నాగమోహన్‌ని, పాలకవర్గాన్ని, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా నాయకులు రాఘవ, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తాసిల్దార్ ఎండి రహిమాన్ మస్తానా, వ్యవసాయ సలహా మండలి జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకర రావు, ఆర్ బి కె సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న నాగిరెడ్డి

ఉప సర్పంచ్‌గా సత్యనారాయణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ నూతన ఉప సర్పంచిగా కోడూరు సత్యనారాయణ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అవనిగడ్డ గ్రామపంచాయతీకి మొట్టమొదటిగా గాజుల జైగోపాల్‌ను ఉప సర్పంచ్‌గా ఎన్నుకొనగా రెండున్నర సంవత్సరాల పాటు ఆయన పదవిలో కొనసాగే విధంగాను అనంతరం కోడూరు సత్యనారాయణకు ఆ పదవి ఇచ్చే విధంగా ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా శుక్రవారం సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. సత్యనారాయణ పేరును గాజుల జై గోపాల్ ప్రతిపాదించగా మరో సభ్యురాలు మానేపల్లి నాగ వెంకట కనకదుర్గ బలపర్చారు. గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా ఆధ్వర్యంలో సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. సత్యనారాయణను ఈవో తోట శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు సత్కరించారు.

కె.విశ్వనాథ్ స్మృతి చిహ్నం ఏర్పాటు చేయాలి

అవనిగడ్డ : కళాతపస్వి కె.విశ్వనాథ్ తెలుగు నాట పుట్టడం తెలుగుజాతి చేసుకున్న అదృష్టమని మాజీ సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కొనియాడారు. విశ్వనాథ్ సంస్మరణార్థం శుక్రవారం స్థానిక గాంధీ క్షేత్రంలో గాంధీ క్షేత్ర కమిటీ, గ్రామీణ యువజన వికాస సమితి, దివిసీమ లలిత కళా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. గాంధీ క్షేత్ర కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, దివిసీమ లలిత కళా సమితి అధ్యక్షుడు పుప్పాల వీరాంజనేయులు, కార్యదర్శి కోనపురెడ్డి చంద్రశేఖర్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కొల్లూరి వెంకటేశ్వరరావు, పూసలపు సుబ్బారావు, ఘంటసాల రాజమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

మండల విఆర్ఒ సంఘ అధ్యక్షుడిగా భగవంతురావు

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడిగా తుర్లపాటి భగవంతురావు ఎన్నికయ్యారు ప్రధాన కార్యదర్శిగా నరేంద్ర అమర్నాథ్, ఉపాధ్యక్షులుగా భూపతి ఆనందరావు, కోశాధికారిగా ఎస్ఎన్‌సి వెంకట్ ఎన్నికయ్యారు. భగవంతరావు మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బందికి అందుబాటులో ఉంటూ వారిని సమస్యలను పరిష్కరించే దానికి కృషి చేస్తానన్నారు. నూతన కమిటీకి మండల రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

జనసేన నాయకుల నిరసన

గుడివాడ : పట్టణంలోని పార్కుల్లో అసాంఘిక కార్యక్రమాలపై అధికారులు దృష్టిలో పెట్టాలని కోరుతూ జనసేన అధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద బూరగడ్డ శ్రీకాంత్ సారధ్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్‌లోని తన ఇంటికి అతి సమీపంలో తన పేరుతో ఉన్న మున్సిపల్ పార్క్‌ను కొడాలి నాని అభివృద్ధి చేసుకోలేకపోయారన్నారు. కొదమల గంగాధరరావు, మజ్జి శ్రీనివాసరావు, వేమూరి త్రినాథ్, సాయన రాజేష్ పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన ఎం.ఎస్.బేగ్



ప్రజాశక్తి-వన్‌టౌన్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఉండవల్లిలోని ఆయన స్వగృహంలో పశ్చిమ నియోజకవర్గ టిడిపి మైనార్టీ నాయకులు ఎం.ఎస్.బేగ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం పరిస్థితులపై చంద్రబాబు ఆరా తీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రను నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని చంద్రబాబు బేగ్‌కు సూచించారు.

రోడ్లు వేయాలని నిరసన

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎర్రకట్ట రోడ్డు వేయాలని, గుంతలు పూడ్చి, ప్రమాదాలను నివారించాలని సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్రకట్ట వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, కార్యవర్గ సభ్యులు డి.వి.రమణబాబు, తూనం వీరయ్య, దుగ్గిరాల సీతారావమ్మ, దోనేపూడి సూరిబాబు, డివిజన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

'మత్తు'తో జీవితం చిత్తు : సిఐ



ప్రజాశక్తి-వన్‌టౌన్: డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దగ్గరైతే జీవితం నాశనమవుతుందని కొత్తపేట పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సుబ్రహ్మణ్యం అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో 'యాంటీ డ్రగ్ డ్రైవ్' అంశంపై సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవ జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదన్నారు. ఈ దశలో మత్తుకు అలవాటు పడితే ఆ జీవితం చెడుబాట పడుతుందన్నారు. మత్తు కలిగించే ఏ పద్దార్ధాన్ని కూడా రుచి చూడాలని భావించవద్దని, ఒకసారి దానికి అలవాటు పడితే జీవితాంతం దానిని వదలలేని పరిస్థితులు ఏర్పడతాయన్నారు. యువత విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి జీవితంలో స్థిరపడేందుకు అవసరమైన ఉపాధిని పొందాలన్నారు. ఆ దిశగా తమ ప్రయాణం కొనసాగాలన్నారు. మత్తుకు బానిసలైతే కేవలం ఆ వ్యక్తికే కాకుండా యావత్ సమాజానికి తీవ్రమైన నష్టం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, ఎస్ఐ షబ్బీర్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్పిరిట్ విక్రయించే వారిపై కేసులు

ప్రజాశక్తి-కంచికచర్ల: ప్రాణాంతకమైన స్పిరిట్ విక్రయించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ మోకా సత్తిబాబు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక యస్ఈబి స్టేషన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరులపాడు మండల పరిధి బోడవాడ గ్రామంలో సింథనీ ఫ్యాక్టరీకి స్పిరిట్ రవాణా చేసే ట్యాంకర్ నుండి మిగిలిపోయిన 9 లీటర్ల స్పిరిట్, నాలుగు లీటర్ల ఎంఎంఎస్ లిక్విడ్‌ను క్యాన్లకు పట్టి గ్రామంలో అమ్మకాలు నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో కేసు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా స్పిరిట్ అమ్మినా, వాడినా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి, రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ కాత్యాయనిపాల్గొన్నారు.

బ్యాంకర్లతో కమిషనర్ సమావేశం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ నగర పంచాయత్ కార్యాలయములో మున్సిపల్ కమిషనర్ డా.ఎస్.జయరాం ఆధ్వర్యంలో పట్టణ స్థాయి బ్యాంక్ మేనేజర్లతో శుక్రవారం రాత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. పేదలందరికీ సొంత ఇంటి కల సాకారం చేసుకునేందుకు కేటాయించిన స్థలములో బ్యాంకులకు ఇచ్చినటువంటి టార్గెట్‌లు అతిత్వరగా పూర్తి చేయాలని సూచించారు.

దేశానికి యువశక్తి అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: యువత నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని సమాజంలో మార్పు తీసుకురావడం ద్వారా దేశ పటిష్టత సాధ్యపడుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. స్థానిక సిద్ధార్థ నగర్‌లోని కెవిఎస్సార్ సిద్ధార్థ కాలేజీ అఫ్ ఫార్మా సూటికల్ సైన్సెస్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సెమినార్‌లో కలెక్టర్ మాట్లాడుతూ అణుశక్తి కన్నా మించిన శక్తి యువ శక్తి అని, దేశ అభివృద్ధికి యువత సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. మంచి సమాజ నిర్మాణానికి యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మన దేశంలో కొద్దిమంది చేతుల్లోనే సంపద కేంద్రీకృతమై ఉందని, దీనికి పేదరికం, నిరుద్యోగం ప్రధాన కారణాలుగా ఉన్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. విలువలతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు, పరిశోధాత్మక కొత్త ఆలోచనలను కలిగి ఉండాలని విద్యార్థులకు కలెక్టర్ ఉద్బోధించారు. యువత క్రియాశీల రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల కూడా యువత శ్రద్ధ చూపాలని, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఇంప్లిమెంటేషన్ అఫ్ ఎనర్జీ సేవింగ్ ప్రాక్టీసెస్ 2015, ఇంప్లిమెంటేషన్ అఫ్ గ్రీనరీ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రమోషన్ ఆక్టివిటీస్ 2018 సంవత్సరాలలో కళాశాలకు ఐఎసీ గుర్తింపు పత్రాలను పొందడం పట్ల కలెక్టర్ అభినందించారు. ప్రముఖ వైద్యులు,



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జి.సమరం మాట్లాడుతూ దేశాభివృద్ధికి కీలకంగా ఉన్న యువతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిశ్రమలను స్థాపించడం, ఉద్యోగ అవకాశాలు కల్పించడం, అందరికి విద్య ద్వారా దేశాభివద్ధి సాధ్యపడుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు యూత్ రెడ్ క్రాస్ టాస్క్ ఫోర్స్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. సెమినార్‌లో కళాశాల కన్వీనర్ పి.శ్యామ్ కృష్ణ, ప్రిన్సిపాల్ ఎ.సునీత తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి పెనుగంచిప్రోలు తిరునాళ్ల



ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరుణాల మహోత్సవాలు ఐదో తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆలయ ఇఒ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు చేస్తున్నారు. 9వ తేదీ వరకు ఈ ఉత్సవాలు వరుసగా ఐదు రోజులు ఘనంగా జరగనున్నాయి. మొదటి రోజు ఆదివారం ఉదయం ఆరు గంటల నాలుగు నిమిషాలకు జ్యోతి స్థాపనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం మునేటి అవతల గల అమ్మవారి ఆడిటోరియంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన దీక్షా స్వాములకు అన్న సమారాధన కార్యక్రమం దేవస్థానం ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహిస్తారు. అదే రోజు రాత్రి 8.42 గంటలకు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దివ్య వార్షిక కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. సోమవారం మధ్యాహ్నం జల బిందెల మహోత్సవం, మూడో రోజు మంగళవారం ఆలయంలో పొంగళ్లు (అంక సేవ) కార్యక్రమం, నాలుగో రోజైన బుధవారం దివ్విన బండారు, ఐదవ రోజైనా గురువారం మహా పూర్ణాహుతి కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. మునేటిలో జలుస్నానాలు, ప్రత్యేకమైన కేశఖండన శాల ఏర్పాటు చేశారు లడ్డు ప్రసాదం కోసం ప్రత్యేకమైన కౌంటర్లను ఏర్పాటు చేశారు. అమ్మవారి కళ్యాణం జరుగు సమయంలో ప్రత్యేకమైన గ్యాలరీలు ఏర్పాటు చేస్తూ ఆలయము చుట్టూ ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆలయ చైర్మన్ చెన్నకేశవరావు కోరారు.



నాల్గో రోజుకు నవదిన ప్రార్థనలు


ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మరియమాత కల్పవల్లిగా విరాజిల్లుతుందని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. గుణదల మహోత్సవాల నవదిన ప్రార్థనలలో భాగంగా శుక్రవారం సాయంత్రం జరిగిన నాలుగోరోజు నవదిన ప్రార్థనలకు బిషప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరియమాతను వేడుకుంటే అందరికీ సహాయపడుతుందన్నారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిగ్నోర్ రెవరెంట్ ఫాదర్ మువ్వల ప్రసాద్ , పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు మాట్లాడుతూ ఉత్సవాల నవదిన ప్రార్థనలలో భాగంగా పుణ్యక్షేత్రం ప్రధాన దేవాలయం వద్ద కొండ దిగువ భాగాన వృద్ధులు, వికలాంగుల కోసం డిజిటల్ స్క్రీన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా కొండపై జరిగే నవదిన ప్రార్థనలు, దివ్యపూజా కార్యక్రమాలు కింద నుండి చూడవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా గురువులు, దివ్య సత్ప్రసాదంతో పాదయాత్రగా కొండపై గుణదల మాత వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు, ఫాదర్ కొలకాని మరియన్న పాల్గొన్నారు.

కేన్సర్ రోగులకు విరాళం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కేన్సర్ రోగుల కోసం హెచ్‌సిజి సిటీ కేన్సర్ సెంటర్ శిరోజాలను విరాళంగా అందించినట్లు కేన్సర్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తెర్లి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. నేచురల్స్ సెలోన్ భాగస్వామ్యంతో హెచ్‌సిజి వైద్యులు ఇతర సహాయక సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కేర్సర్‌తో చికిత్స పొందుతున్న వారికి శిరోజాల విరాళం కార్యక్రమంతో హెచ్‌సిజి వినూత్న కార్యక్రమం నిర్వహించిందన్నారు. దానం చేసిన వెంట్రుకలను అవసరమైన కేన్సర్ రోగుల విగ్గుల తయారీకి ఉపయోగిస్తారన్నారు. ఈసందర్భంగా వెంట్రుకలను దానం చేసిన వారికి అభినందనలు తెలిపారు.

ముళ్లపాడులో భూసర్వే ప్రారంభం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : మండల పరిధిలోని ముళ్లపాడు గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించే విధంగా సిఎం జగన్ భూముల రీసర్వేకు శ్రీకారం చుట్టారని అన్నారు. దాదాపు వంద సంవత్సరాల తర్వాత సమగ్ర స్థాయిలో భూ సర్వే జరుగుతుందని, దీనిలో పూర్తిస్థాయి ఆధునిక టెక్నాలజీ ద్వారా డ్రోన్‌లను వినియోగించి, క్షుణ్ణంగా పరిశీలించి సర్వే చేస్తారని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు ఏర్పడకుండా పాత భూ రికార్డులను ప్రక్షాళన చేస్తూ రీ సర్వే ద్వారా కొత్త భూ రికార్డులను నమోదు చేయడం జరుగుతుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడపాటి లావణ్య, ఎంపీపీ మార్కపుడి గాంధీ, జడ్పిటిసి వుట్ల నాగమణి, మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు వేల్పుల రవికుమార్, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, గూడపాటి రవి, కూచి విష్ణు, సోమయ్య పాల్గొన్నారు.



కేన్సర్‌కు ప్రాథమిక దశలో చికిత్స సులువు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: కేన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స సలువవుతుందని, 40 సంవత్సరాలు దాటిన వారు ప్రతి ఒక్కరూ విధిగా ఆరోగ్య నియమాలు పాటిస్తూ, వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణులు, హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ గోపీచంద్ అన్నారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా బాల్డ్ అండ్ బోల్డ్ ప్రచారంలో భాగంగా గుణదల హెచ్‌సిజి కేన్సర్ సెంటర్‌లో అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ ఒకప్పుడు కేన్సర్ పేరు వింటేనే భయపడిపోయారని, కాని నేడు ప్రజలలో కొంత అవగాహన కలిగిందని దీనితో క్యాన్సర్ చికిత్సకు వస్తున్నారన్నారు. అయితే ప్రజల్లో ఇంకా విస్తృత అవగాహణ పెరగాల్సిన అవసరం ఉందని, కేన్సర్ నివారణకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ కేన్సర్ చికిత్సకు అత్యాధునిక వైద్యం అందించడంలో హెచ్‌సిజి ఎంటర్ విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిజి సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తెర్లి, కిషోర్ పాల్గొన్నారు.

38వ డివిజన్లో వెలంపల్లి పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక 38వ డివిజన్‌లోని 159వ సచివాలయం పరిధిలో 182వ రోజు ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ఆయా ప్రాంతాలలో పర్యటించారు. గడప గడపకు వెళ్లి ప్రజలకు ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వ పరంగా జరిగిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 38వ డివిజన్ కార్పొరేటర్ షేక్ రేహామతున్నిసా, హయత్, శ్రీనన్నదళం నాయకులు పోతిన వరప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.